Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 68 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 08-3-2025 పేజీలు : 12 వెల : 2/-

## లక్ష్యానికి మించి మహిళలకు వడ్డీ లేని రుణాలిచ్చాం : మంత్రి సీతక్క



**హైదరాబాద్ :** ఈ ఆర్థిక సంవత్సరంలో అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యం రూ.20 వేల కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించామని చెప్పారు. పుస్తకాల్లో ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారని, కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలుగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్లోని యూసఫ్గూలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ ప్రాంగణంలో 'మహిళా సాధికారత కార్యాచరణ ప్రణాళిక' అనే అంశంపై జరిగిన వర్క్ షాప్ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిఇఓ దివ్యా దేవరాజన్, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపిఎంలు పాల్గొన్నారు. మహిళా ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్ను ప్రారంభించిన మంత్రి సీతక్క మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల కష్టానికి తగిన

మిగతా 2లో

## దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే.. డీలిమిటేషన్

2లో



- సీఎం రేవంత్ రెడ్డి

- ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని వెల్లడి
- ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రంలోనూ అధికారంలో లేదని వివరణ
- ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని వ్యాఖ్యలు

# ఇక నెక్ట్స్ టార్గెట్ అదేనా..?



- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుతో మారిన తెలంగాణ రాజకీయ సమీకరణాలు!
- బీజేపీ విజయాల్లో కీలకంగా కిషన్ రెడ్డి

**ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలతో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ను అష్ట దిగ్బంధం చేయడమే లక్ష్యంగా కాషాయ నేతలు పని చేస్తున్నారు. శాసన సభలో 8 మంది ఎమ్మెల్యేలు, శాసన మండలిలో ముగ్గురు ఎమ్మెల్సీలతో బీజేపీ వాయిస్ మరింత పెరగనుంది. దీంతో బలంగా ప్రజల్లోకి వెళ్ళడానికి అవకాశం దక్కినట్లు అయింది. తెలంగాణలో కాషాయ జెండా రెపరపలాడింది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండు కైవసం చేసుకుని కమలనాథులు సత్తా చాటారు. శాసన మండలిలో బలం పెంచుకోవడంతోపాటు రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలను మార్చేసింది భారతీయ జనతా పార్టీ విజయం. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలో రెట్టింపు ఓటింగ్ శాతంతో 8 ఎంపీ స్థానాలను బీజేపీ దక్కించుకుంది.**

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాషాయ పార్టీకి 8 ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎంపీల్లో ఇద్దరు కేంద్రమంత్రులుగా సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలో ఇంతకు ముందు ఈ తరహాలో అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీలో బీజేపీ సంఖ్యాబలం లేదు. 2023 ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించలేకపోయినా.. ఆ తర్వాతి పరిణామాలను ఒక్కొక్కటిగా తమకు అనుకూలంగా మలుచుకుంటూ కమలదండు కదులుతోంది. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రతి అంశాన్ని అధికారపక్షంతో పోటీపడి తామే ఫ్రేమ్లో ఉండేలా బీజేపీ వ్యూహాలను రచిస్తోంది. మూసీ ప్రక్షాళన ఇష్యూ, గత బీఆర్ఎస్ పాలన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీపై విమర్శలు, ఆరు గ్యారంటీ ల అమలుపై పోరాటం, రైతు సమస్యలపై ధర్నాలతో రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో తమ బలాన్ని పటిష్టం చేసుకుంటుంది. గత పదేళ్ల కేసీఆర్ పాలన ను ప్రజలు తిరస్కరిస్తే.. రేవంత్ పాలనపై 14 నెలలోనే అంత వ్యతిరేకత వచ్చిందని కాషాయ నేతలు జనంలోకి బలంగా తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దాన్ని రుజువు చేయడానికి ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మూడింట రెండు స్థానాల్లో విజయబావుటా ఎగురవేసింది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి ప్రచారం చేసిన కాంగ్రెస్ ఓటమికి ప్రభుత్వ వ్యతిరేకత, బీజేపి పట్ల పెరుగుతున్న ఆదరణకు నిదర్శనం అని కేంద్రమంత్రి, బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రానున్న స్థానిక ఎన్నికలలో సత్తా చాటేందుకు ఈ విజయం బీజేపీకి చాలా పెద్ద అడ్వాంటేజ్ కానుందంటున్నారు కమలనాథులు. అధికార కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అని బీజేపీ నేతలు పెద్దల సభలో సంఖ్య బలం పెంచుకుని నిరూపించారు. మరో వైపు బీఆర్ఎస్ను కోలుకోకుండా చేసి, ఆ గ్యాప్లో బీజేపీ ఫిట్ అవ్వాలని

మిగతా 2లో



## 2050 నాటికి దేశంలో 44 కోట్ల మంది ఊబకాయులు

- ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఊబకాయం సమస్యను మరొకసారి ప్రస్తావించారు. 2050 నాటికి 44 కోట్ల మంది భారతీయులు ఊబకాయులు అవుతారని నొక్కిచెప్పేందుకు ఒక నివేదికను ప్రధాని ఉటంకించారు. అది దిగ్భ్రాంతికర, ప్రమాదకర సంఖ్య అని మోడీ పేర్కొన్నారు. ఊబకాయం సమస్యను అధిగమించేందుకు వంట నూనె వాడకాన్ని పది శాతం మేర తగ్గించాలని మోడీ మళ్లీ పిలుపు ఇచ్చారు. సకాలంలో చర్య తీసుకోని పక్షంలో భవిష్యత్తులో భారీ స్థాయిలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన హెచ్చరించారు. తీర ప్రాంత కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటన సందర్భంగా దాద్రా, నగర్ హవేలి, దామన్, దయ్యూలో రూ. 2500 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం సిల్వాసాలో ఒక ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగించారు. సింగపూర్ ఒకప్పుడు కొద్ది మంది మత్స్యకారులు నివసించిన దీవి అని, కానీ, తన పౌరుల కఠిన శ్రమ కారణంగా స్వల్ప కాలంలోనే అభివృద్ధి చెందిన దేశంగా మారిందని మోడీ సభికులతో చెబుతూ, దాద్రానగర్ హవేలి, దామనఖ దయ్యూ కూడా అదే విధంగా మారవచ్చునని సూచించారు. కేంద్రపాలిత ప్రాంత ప్రజలు ఆ మార్పు తీసుకురాగలరు. ఆ కృషిలో వారికి దన్నుగా నిలిచేందుకు నేను సిద్ధం' అని మోడీ ప్రకటించారు. 'దాద్రా నగర్ హవేలి, దామన్ దయ్యూ

మిగతా 2లో



## పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?: బండి సంజయ్ ప్రశ్న

- ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శ
- డ్రైవర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించారని ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందన్న బండి సంజయ్

2లో

## టిజిఎస్ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ



2



## వరంగల్లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ: కేసీఆర్

**హైదరాబాద్:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మొదటి నుంచి కాపాడుకుంటూ వస్తున్న బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణ సమాజానికి రాజకీయ రక్షణను, పాలనా పరిరక్షణను అందించగలదని, ఈ విషయం గత పద్నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి స్పష్టమైందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మొదటి

మిగతా 2లో

## బీఎడ్ పేపర్ లీక్... పరీక్ష రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- నాగార్జున వర్సిటీ పరిధిలో బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు
- ఈ మధ్యాహ్నం జరగాల్సిన పరీక్ష... అరగంట ముందే క్వశ్చన్ పేపర్ లీక్
- తీవ్రంగా పరిగణించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



2లో

# 2050 నాటికి దేశంలో 44 కోట్ల మంది ఊబకాయులు : ప్రధాని మోడీ

మనకు కేవలం కేంద్రపాలిత ప్రాంతంకాదు, కానీ మనకు గర్వకారణం, వారసత్వ సంపద. అది విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందింది' అని ఆయన పేర్కొన్నారు. మోడీ ఒక నివేదిక గురించి ప్రస్తావిస్తూ , 2050 నాటికి 44 కోట్ల మంది భారతీయులు ఊబకాయులు అవుతారని, అది దిగ్భ్రాంతికరమని, ప్రమాదకరమని అన్నారు. ప్రతి మూడవ వ్యక్తి ఊబకాయం కారణంగా తీవ్ర రుగ్మతలతో బాధపడవచ్చునని ఆయన హెచ్చరించారు. ప్రజలకు సరసమైన ధరల్లో, నాణ్యమైన జనరిక్ మందులు సమకూర్చడానికి కేంద్రం దేశవ్యాప్తంగా 25 వేల జన్ ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయగలదని మోడీ ప్రకటించారు.

రెండు రోజుల పాటు ప్రధాని మోదీ దాద్రా నగర్ హహేలీ పర్యటన కొనసాగుతుంది. అనంతరం శనివారం గుజరాత్ లోని నవ్‌సారిలో పర్యటిస్తారు మోదీ. మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రధాని పాల్గొంటారు. ఈ సందర్భంగా రూ.2580 కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. సిల్వాసాలో రూ. 460 కోట్ల నిధులతో నిర్మించిన నమో ఆస్పత్రిని ప్రారంభించారు మోదీ.దాద్రా నగర్ హహేలికి ప్రధాని మోదీ వరాలజల్లు.. రూ.2580 కోట్ల పనులకు శ్రీకారంభారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర పాలిత ప్రాంతం దాద్రా నగర్ హవేలిలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.2580 కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. సిల్వాసాలో రూ. 460 కోట్ల నిధులతో నిర్మించిన నమో ఆస్పత్రిని ప్రారంభించారు మోదీ. ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలకు నమో ఆస్పత్రి ఎంతో ఉపయోగంగా ఉంటుంది.దాద్రా-నాగర్ హవేలీ చేరుకున్న ప్రధాని మోదీకి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింద. సిల్వాసాలో, ప్రధానమంత్రి మోదీ కేంద్రపాలిత ప్రాంతం కోసం రూ. 2,580 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం నమో ఆసుపత్రిని ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన వారికి నియామక పత్రాలను కూడా అందజేశారు.

దీని తరువాత, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మన రాష్ట్రం ఆధునిక గుర్తింపుతో ఉద్భవిస్తోందని అన్నారు. సిల్వస్సా అన్ని ప్రాంతాల ప్రజలు నివసించే నగరంగా మారింది. దాద్రా - నాగర్ హవేలీలలో కొత్త అవకాశాలు ఎంత వేగంగా అభివృద్ధి చెందాయో ఇక్కడి విశ్వనగర వాతావరణం చూపిస్తుందన్నారు ప్రధాని. చాలా సంవత్సరాల తర్వాత ఇక్కడికి వచ్చే అవకాశం పొందానని ప్రధాని మోదీ అన్నారు. గతంలో సిల్వస్సా, మొత్తం దాద్రా - నాగర్ హవేలీ, డామన్-దయ్యూ చాలా భిన్నంగా ఉండేవన్నారు. సముద్ర తీరంలోని ఈ చిన్న ప్రదేశంలో ఏమి జరుగుతుందో అని ప్రజలు కూడా అనుకునేవారు. కానీ ఇక్కడి ప్రజల సామర్థ్యాలపై నమ్మకం ఉంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న వారందరికీ అభినందనలు అంటూ ప్రధాని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి ప్రచారంలో భాగంగా, ఇక్కడ అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు పర్యాటకం వంటి ప్రతి రంగానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తాయన్నారు. ఇక్కడ కొత్త అవకాశాలను సృష్టిస్తాయని ప్రధాని అన్నారు. దాద్రా- నాగర్ హవేలీ, డామన్-దయ్యూ ఈ రాష్ట్రాలు మనకు గర్వకారణం, మన వారసత్వం కూడా అని ప్రధాని మోదీ అన్నారు. అందువల్ల, ఈ రాష్ట్రాన్ని ఒక నమూనా రాష్ట్రంగా మారుస్తున్నామన్నారు. ఇది మొత్తం అభివృద్ధికి ప్రసిద్ధి చెందింది. ఒక దేశం-ఒక రేషన్ కార్డు ప్రతి వ్యక్తికి ఆహారాన్ని హామీ ఇచ్చింది. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు చేరుతోంది. భారత్‌నెట్ ద్వారా డిజిటల్ కనెక్టివిటీ బలపడిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ప్రతి కుటుంబాన్ని బ్యాంకింగ్ సేవలకు అనుసంధానించిందని, ప్రతి లబ్ధిదారుడు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రయోజనాలను పొందుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకాల విజయాలు ఇక్కడి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. ప్రభుత్వ పథకాలు వారి జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులు చాలా విస్తృతమైన ప్రభావాలను చూపుతున్నాయని ప్రధాని మోదీ తెలిపారు..

# ఇక నెక్స్ట్ టార్గెట్ అదేనా..?

చూస్తోంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ అంతా కమలం వైపు టర్న్ అవడానికి ఇదొక చక్కటి అవకాశంగా భావిస్తోంది. బీఆర్ఎస్ చెబుతున్నట్లు పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉప ఎన్నికలు వచ్చినా అవి బీజేపీకే కలిసొచ్చే ఛాన్స్ ఉందని చర్చ నడుస్తోంది.

డబుల్ ఇంజిన్ సర్కార్ దిశగా తెలంగాణ ప్రజలను మైండ్ సెట్ చేయడంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సక్సెస్ అవుతున్నారు. ఉమ్మడి ఏడు జిల్లాల్లో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు గెలించింది భారతీయ జనతా పార్టీ. ఉత్తర తెలంగాణలో పూర్తిగా తమ పట్టును నిలుపుకుంది. అదే ఊపుతో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన మెజారిటీ అవకాశం తమకే ఉంటుందని కాషాయ నేతలు భావిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా కూడా పార్టీని బలోపేతం చేసేలా అగ్రనేతలు ఫోకస్ చేశారు. మంద కృష్ణ మాదిగ ద్వారా ఎస్సీ లకి చేరువైతే.. ఆర్ కృష్ణయ్య కి రాజ్యసభ ఇచ్చి బిసి వర్గాలను ప్రభావితం చేసేలా ప్రణాళికలు వేశారు.

మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలతో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్‌ను అష్ట దిగ్బంధం చేయడమే లక్ష్యంగా కాషాయ నేతలు పని చేస్తున్నారు. శాసన సభలో 8 మంది ఎమ్మెల్యేలు, శాసన మండలిలో ముగ్గురు ఎమ్మెల్సీలతో బీజేపీ వాయిస్ మరింత పెరగనుంది. దీంతో బలంగా ప్రజల్లోకి వెళ్ళడానికి అవకాశం దక్కినట్లు అయింది. అటు కేంద్రంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు మరో ఆరుగురు ఎంపీలు, లక్ష్మణ్, ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులతో పార్లమెంట్ తెలంగాణ బీజేపీ ప్రాతినిధ్యం కొనసాగనుంది. ఇక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటితే.. నెక్ట్ స్టాప్ అసెంబ్లీ ఎన్నికలే అని, అక్కడ విజయఢంకా మోగించి అధికార పగ్గాలు చేపట్టాలని కాషాయ దండు భావిస్తోంది. తెలంగాణలో బీజేపీ అనుకున్నది సాధిస్తోంది. రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కమలదళం.. జరుగుతున్న అన్ని ఎన్నికల్లోనూ సత్తా చాటుతోంది. లేటెస్ట్‌గా మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని గెలుచుకుని దూకుడుగా ముందుకు సాగుతోంది. కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య తొలి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధించారు.. అలాగే.. ఉత్కంఠభరితంగా సాగిన కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డి సూపర్ విక్టరీ సాధించారు. ఒకరకంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని మించి రిజల్ట్స్ రాబట్టింది కమలం పార్టీ.. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తెలంగాణలో బీజేపీ పట్టు మరింతగా పెరిగింది. ఈ ఎన్నికలు జరిగిన 6 లోక్‌సభ స్థానాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాలు, 13 జిల్లాలు, 217 మండలాల్లో బీజేపీ హవా స్పష్టంగా కనిపించింది.

బీజేపీ కీలక విజయాల్లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాత్ర అత్యంత కీలకమనే చెప్పాలి. సాధారణంగా గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలను పార్టీ అగ్రనేతలు అంత సీరియస్‌గా తీసుకోరు. కానీ ఇందుకు భిన్నంగా కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోయారు. ఈ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్న పట్టభద్రులు, టీచర్లతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. జిల్లాలు, చిన్న స్థాయి పట్టణాల్లో కూడా విస్తృతంగా పర్యటించి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఓటర్లను ప్రత్యక్షంగా కలిశారు. సాధ్యమైనన్నీ ఎక్కువసార్లు ఓటర్లను కలవాలని పార్టీ కేడర్‌కు సూచించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఉన్న నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. ఆ రకంగా బీజేపీకి కీలక విజయాలు దక్కేలా చేశారు.

**పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు**

అసెంబ్లీ ఎన్నికల తరువాత తెలంగాణలో బీజేపీ బలం పుంజుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించకపోయినా.. ఆ తరువాత ఆరు నెలల గ్యాప్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ దుమ్మురేపింది. అధికార పార్టీతో సమానంగా 8 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ ఈ స్థాయిలో సీట్లు సాధించడం సాధారణ విషయం కాదు. ఈ విజయంలోనూ కిషన్ రెడ్డి పాత్ర కీలకమనే చెప్పాలి. ఓ వైపు తాను ప్రాతినిథ్యం వహిస్తున్న సికింద్రాబాద్‌లో ప్రచారం చేపడుతూనే%ౌ% ఇతర నియోజకవర్గాల్లోనూ ప్రచారం చేపట్టారు. అధికార పార్టీకి ధీటుగా ఫలితాలు సాధించడంలో సక్సెస్ అయ్యారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం మరింత బాధ్యత పెంచిందన్న కిషన్‌రెడ్డి.. రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతామన్నారు.

**స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని ప్రణాళికలు**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తరువాత బీజేపీలో జోష్ మరింతగా పెరిగింది. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మంచి ఫలితాలు సాధించాలని భావిస్తున్న కమలదళం.. ఆ దిశగా ఇప్పటికే వ్యూహాలు సిద్ధం చేసుకుంటోంది. క్షేత్రస్థాయిలో బలపడటం ద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయానికి బాటలు వేసుకోవాలని భావిస్తోంది.

**అభినందించిన ప్రధాని మోదీ..**

తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా నిలిచిన ప్రజతకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానంటూ పేర్కొన్నారు. అలాగే.. ఏపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే అభ్యర్థులకు కూడా మోదీ అభినందనలు తెలిపారు.

# వరంగల్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ: కేసీఆర్

నుంచి కాపాడుకుంటూ వస్తున్న బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణ సమాజానికి రాజకీయ రక్షణను, పాలనా పరిరక్షణను అందించగలదని, ఈ విషయం గత పద్నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి స్పష్టమైందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ సమాజంలో రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి అనిశ్చితే నిదర్శనమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27వ తేదీకి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో రజతోత్సవ వేడుకల్లో భాగంగా.. వరంగల్ జిల్లాలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు వరంగల్ సమీపంలోని విశాలమైన అనువైన ప్రదేశాలను పరిశీలించి త్వరలో సభావేదిక స్థలాన్ని నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం నాడు జరిగే కీలక సమావేశంలో ఇందుకు సంబంధించి సుదీర్ఘ చర్చ జరిగింది.

ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పాటు పోరాటాలు నడిపి ఎన్నో త్యాగాలతో తెలంగాణను సాధించుకున్నామని తెలిపారు. అనంతరం పదేండ్ల పాటు ఎంతో అప్రమత్తతతో తెలంగాణ స్వరాష్ట్రంలో పాలనను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నామని.. అంతటి గొప్ప ప్రగతిని సాధించిన తెలంగాణ సమాజం నేడు మోసపోయి గోసపడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సందర్భంలో నిర్వహించుకుంటున్న రజతోత్సవ వేడుకలు, కేవలం బీఆర్ఎస్ పార్టీకే పరిమితం కాదని, యావత్ తెలంగాణ సమాజానికి అందులో భాగస్వామ్యం ఉందని స్పష్టం చేశారు. 'బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్థిత్వ పార్టీ. ఇది తెలంగాణ ప్రజల పార్టీ. ప్రజలు బీఆర్ఎస్‌ను తెలంగాణ పార్టీగా తమ సొంతింటి పార్టీగా భావిస్తారు. ప్రజలు ఇవాళ అనేక కష్టాల్లో ఉన్నారు. వారి రక్షణ బీఆర్ఎస్ పార్టీనే అని నమ్ముతున్నారు.' అని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఆశపెట్టిన గ్యారంటీలను, వాగ్దానాలను నమ్మిన ప్రజలు ఇవాళ రాష్ట్ర ప్రభుత్వ నిజస్వరూపం తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఇక ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించే భారీ బహిరంగసభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని సమావేశంలో ఆశాభావం వ్యక్తమైంది. బహిరంగ సభ సన్నాహక సమావేశాలను నియోజకవర్గాల వారీగా నిర్వహించాలని, అందుకు త్వరలో కమిటీలను వేయనున్నట్టు కేసీఆర్ తెలిపారు.

వరంగల్ బహిరంగ సభ అనంతరం.. బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగతంగా పటిష్ట పరిచి , ఆ దిశగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆ తర్వాత నూతన కమిటీల బాధ్యులతో ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో యువత, మహిళా భాగస్వామ్యం పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు, దేశంలో నడుస్తున్న వర్తమాన రాజకీయ పరిస్థితులపై సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. అందుకనుగుణంగా పార్టీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహాలు అమలుచేయాల్సిన రాజకీయ ఎత్తుగడలపై లోతైన చర్చ జరిగింది. గత ఒడిదొడుకులను అనుభవాలను పరిగణలోకి తీసుకుని వాటిని విశ్లేషిస్తూ, వర్తమానానికి అన్వయించుకుంటూ భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా కార్యాచరణను అమలు పరచాలని సమావేశంలో నిర్ణయించారు.

కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా కూడా, తెలంగాణ సమాజానికి మొదటి నుంచీ అవి వ్యతిరేకంగానే పని చేస్తున్నాయని సమావేశంలో ఆవేదన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని పటిష్టం చేసుకొని దేశ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల పట్ల నిత్యం అప్రమత్తతతో ఉండాలని సమావేశం భావించింది.

తెలంగాణ ఇంటి పార్టీ ప్రాతినిధ్యం పార్లమెంటులో లేకపోవడం వలన తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లుతుందని అంశంపై చర్చ జరిగింది. ఇదే విషయాన్ని ప్రజలకు మరింతగా అర్థం చేయించి పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ప్రాతినిధ్యం ఉండి రాష్ట్ర హక్కులను కాపాడుకునే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.

కాగా పలు అంశాలపై చర్చ సందర్భంగా అధినేత అందరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న నేతలు వారి వారి అభిప్రాయాలను అధినేత ముందుంచారు. దాదాపు ఎనిమిది గంటల పాటు సాగిన సుదీర్ఘ చర్చలో.. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వైఖరులను తిప్పి కొడుతూ తెలంగాణ సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ అధ్యక్షతన సాగిన సమావేశం నిర్ణయించింది.

# నేడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు




**హైదరాబాద్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్ నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయల్‌డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఇందిరామహిళాశక్తి కార్యక్రమం నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ వైపు ఉన్న దారు ల్లో ఆంక్షలు విధిస్తున్నామని, మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 10 గంటలవరకు ఈ ఆంక్షలు వర్తిసాయని పేర్కొన్నారు. టివోలి క్రాస్ రోడ్స్ నుంచి ప్లాజా క్రాస్ రోడ్స్ వరకు మీటింగ్ సమయంలో రోడ్డు బంద్ చేస్తామని , వాహనదారులు పంజాగుట్ట-గ్రీన్‌ల్యాండ్స్-బేగంపేట-సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వరకు ట్రాఫిక్ ఆంక్షల సమయంలో ప్రయాణించవద్దని సూచించారు.చిలకలగూడ క్రాస్ రోడ్స్, ఆలుగడ్డబావి క్రాస్‌రోడ్, సంగీత్ క్రాస్‌రోడ్, వైఎంసీఏ క్రాస్‌రోడ్, ప్యాట్నీక్రాస్‌రోడ్, ఎస్‌బీహెచ్ క్రాస్‌రోడ్, ప్లాజా, సీటీఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్‌ఉప్‌కార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, త్రిముల్‌ఘరీ క్రాస్‌రోడ్స్, తాడ్‌బంద్ క్రాస్‌రోడ్, సెంటర్‌పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి క్రాస్‌రోడ్, రసూల్‌పురా జంక్షన్, బేగంపేట, పారడైజ్ జంక్షన్లలో అధికరద్దీ ఉండే అవకాశమున్నందున ప్రజలు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఎంజీ రోడ్, ఆర్పీ రోడ్, ఏడీ రోడ్‌లలో ప్రయాణించవద్దని సూచించారు. ఆలుగడ్డ బావి , సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను సంగీత్ క్రాస్ రోడ్ వైపు క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా మళ్లిస్తామని తెలిపారు.తుకారాంగేట్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను సెయింట్ జాన్స్ రోటరీ వైపు సంగీత్, క్లాక్ టవర్, ప్యాట్నీ, పారడైజ్ మీదుగా మళ్లిస్తామని, సంగీత్ క్రాస్ రోడ్స్ నుంచి బేగంపేట్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను వైఎంసీఏ నుంచి క్లాక్ టవర్‌వైపు ప్యాట్నీ, పారడైజ్, సీటీఓ, రసూల్‌పుర నుంచి బేగంపేటవైపుకు మళ్లిస్తామని చెప్పారు. బేగంపేట నుంచి సంగీత్ క్రాస్ రోడ్స్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను బలామ్‌రాయి, బ్రూక్‌బాండ్, టివోలి, స్వీకార్‌ఉప్‌కార్, వైఎంసీఏ, సెయింట్‌జాన్స్‌రోటరీ నుంచి సంగీత్‌వైపు మళ్లిస్తారు. బోయిన్‌పల్లి, తాడ్‌బంద్ నుంచి టివోలి వైపుకు బ్రూక్ బాండ్ మీదుగా సీటీఓ, రాణిగంజ్, టాంక్ బండ్‌మీదుగా మళ్లిస్తారు .కారానా, జేబీఎస్ నుంచి ఎస్‌బీహెచ్ ప్యాట్నీ వైపు వెళ్లే వాహనాలను స్వీకార్ ఉప్‌కార్ వద్ద వైఎంసీఏ, క్లాక్‌టవర్, ప్యాట్నీ మీదుగా టివోలి వైపు మళ్లిస్తారు. ప్యాట్నీ నుంచి వచ్చే వాహనాలను స్వీకార్‌ఉప్‌కార్ ఎస్‌బీహెచ్ వైపుకు రానీయమని, క్లాక్‌టవర్, వైఎంసీఏ, సీటీఓవైపు మళ్లిస్తారని తెలిపారు. ఆర్టీఏ త్రిముల్‌ఘరీ, కారానా, మల్కాజిగిరి, సఫిల్‌గూడనుంచి ప్లాజా వైపు వెళ్లే వాహనాలను టివోలి వద్ద స్వీకార్‌ఉప్‌కార్, వైఎంసీఏ, బలంరాయ్, సీటీఓ వైపుకు మళ్లిస్తామని జోయల్ డేవిస్ తెలిపారు. గ్రేటర్ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

## దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై స్పందించారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ ప్రాతినిధ్యం అంతంతమాత్రమేనని, ఇటీవలి ఎన్నికల్లో బీజేపీకి దక్షిణాదిన వచ్చింది 29 ఎంపీ స్థానాలేనని అన్నారు. దక్షిణాదిన ఒక్క రాష్ట్రంలోనూ బీజేపీకి అధికారం లేదని, ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని తెలిపారు. అందుకే బీజేపీ ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని... అందుకు డీలిమిటేషన్ అంశాన్ని వాడుకుంటోందని వివరించారు. డీలిమిటేషన్ అమలు జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి చేకూరుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ఆదేశాలతోనే దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేశాయని అన్నారు. కేంద్రం మరో 30 ఏళ్ల పాటు డీలిమిటేషన్ ను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణ భారతదేశంలో జనాభా ఏ రీతిలో పెరుగుతుందో చూడాలన్నారు.

## పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?: బండి సంజయ్ ప్రశ్న

పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి ముఖ్యమంత్రి గారూ? అంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను నాలుగేళ్లుగా ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా తీరు మారదా? అని ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

## టిజిఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్‌ఆర్టీసీ) ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. ఆర్‌టిసి ఉద్యోగులకు 2.5 శాతం డిఏను చెల్లిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిఏ ప్రకటనతో ప్రతి నెల ఆర్టీసీ సంస్థపై రూ.3.6 కోట్లు అదనపు భారం పడుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. దాదాపు రూ.5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి వెల్లడించారు. మహా లక్ష్మి పథకం ప్రారంభం తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారని వెల్లడించారు. దీనివల్ల ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగి వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మహిళా ప్రయాణికులు అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సులకు డిమాండ్ పెరిగిందని అన్నారు. మహిళా సమైక్య సంఘాలతో బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన ఆ బస్సులు నడిపించి తద్వారా మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించి తొలి విడతగా 150 బస్సులను ఆర్టీసికి అందజేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టీ బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీతో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా రేపు మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, తాను లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు.

## బీఎడ్ పేపర్ లీక్... పరీక్ష రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ

**అమరావతి :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షా పత్రం లీకేజి అంశాన్ని ప్రభుత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. నేటి మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్‌మెంట్ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రం నిర్ణీత సమయానికి అరగంట ముందే లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. దీనిపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించారు. పేపర్ లీక్ పై విచారణ నిర్వహించాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షను రద్దు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు.

ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులకు నిర్దేశించారు.

## రూ. 65.90 లక్షల విలువైన డ్రగ్స్ దహనం



**హైదరాబాద్:** హైదరాబాద్ ఎక్సైజ్ డివిజన్‌లోని 5ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ల పరిధిల్లో పట్టుబడిన రూ.65.40లక్షల విలువైన గంజాయి, డ్రగ్స్‌ను శుక్రవారం ఆబ్కారీ అధికారులు కాల్చివేశారు. చార్మినార్ , ధూల్ పేట్ , ముషీరాబాద్, నాంపల్లి, నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసుల్లో మొత్తం 121.36కిలోల గంజాయి, 1.40కేజీల హషిష్ ఆయిల్ వంటి మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. దీంతో డిస్పోజల్ అధికారి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కేఏబీ శాస్త్రీ అదేశాల మేరకు శుక్రవా రం ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో షాద్‌నగర్‌లోని జీజే మల్టీకావ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో గంజాయిని, డ్రగ్స్‌ను దహనం చేశారు. దహనం చేసిన డ్రగ్స్ విలువ 65.90 లక్షలుగా ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ దహన ప్రక్రియలో ఎస్ఐలు శ్రవణ్ కుమార్, రమేశ్ బాబు, సూర్య ప్రకాశ్, శివకృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

**నగరంలో విదేశీ మత్తు పదార్థం పట్టివేత**

విదేశాల్లో సాగయ్యే సువాసన కలిగిన ఓజీ కుష్(హైబ్రిడ్ గంజాయి) విక్రయిస్తున్న వ్యక్తిని ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.1.40లక్షల విలువ చేసే 33.26 గ్రాముల ఓజీకుష్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ సీఐ నాగ రాజు కథనం ప్రకారం%ౌ%విదేశాల నుంచి బెంగుళూరు, ఢిల్లీ ప్రాంతాలకు సరఫరా అయ్యే ఓజీ కుష్‌ను ఎక్కువ రాజస్థాన్ ప్రాంతాలకు చెందిన వారు వినియోగిస్తారు. ఈ మత్తు పదార్థాన్ని హైదరాబాద్‌లో గ్రామ్‌కు రూ.4వేల నుంచి రూ.5వేల చొప్పున విక్రయిస్తారు. ఈ క్రమంలో ఎండీ సాజిద్ రాజస్థాన్ నుంచి తక్కువ ధరకు ఒజీకుష్‌ను కొనుగోలు చేసి మేడ్చల్ జీడిమెట్ల ప్రాంతంలో విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి.. మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఎండీ మోహినుద్దీన్ సూచన మేరకు కమీషన్ ప్రాతిపదికన మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు వెల్లడించాడు.

సత్యమేవ జయతే



# స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో అవకాశాలిస్తాం



మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్

## పారిశుధ్య సిబ్బంది,స్టాఫ్ నర్స్ లకు ఘన సన్మానం





**సత్యమేవ జయతే:మెదక్** స్థానిక సంస్థల ఎన్నికలు నామినేటెడ్ పదవుల్లో మహిళలకు సముచిత అవకాశాలు కల్పిస్తామని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్ స్పష్టం చేశారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆవుసుల భవాని ఆద్వర్యంలో మెదక్ లోని ద్వారకా గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, స్టాఫ్ నర్స్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం అంజలీయాదవ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ఎక్కడ పోటీ చేసిన వారికి సపోర్ట్ చేస్తామన్నారు.మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.మార్చి 8 న ప్రభుత్వమే అధికారికంగా హైదరాబాద్ లో మహిళా దినోత్సవ వేడుకలు జరుపుతుందన్నారు.మహిళలకు ఫ్రీ బస్సు, ఐదు వందలకే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్ళు, ఆరోగ్య శ్రీ, డ్వాక్రా రుణాలు వంట ఎన్నో సంక్షేమ పథకాలను రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతుందన్నారు. త్వరలోనే జిల్లాలో మహిళా కాంగ్రెస్ కమిటీలు వేస్తామని తెలిపారు.మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని, సోషల్ సర్వీస్ చేయడంలో ముందున్నరన్నారు.తమ ట్యాలెంట్ తో మహిళలు ముందుకుసాగాలన్నారు. ఆడది అంటే మహాశక్తి అని, అమ్మలేనిదే జీవం లేదన్నారు. కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని, మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని, మాజీ ఎంపిపి అరుణ మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి సులోచన, గోదల జ్యోతి, జిల్లా నాయకులు హరిత నర్సింగ్ రావు,స్వరూప తదితరులు ఉన్నారు.

# ఎండిపోతున్న రైతుల పంటను చూసి చలించిన జిఎమ్మార్ ఫౌండేషన్ చైర్మెన్





**సత్యమేవజయతే నారాయణఖేడ్**కల్హేర్ మండలంలోని మార్డి,కృష్ణపూర్,ఇంద్రనగర్,కల్హేర్ గ్రామలలో సాగునీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి దుఃఖంతో ఉన్న రైతులను ఓదార్చిన జిఎమ్మార్ ఫౌండేషన్ చైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ అనంతరం ఆయన మాట్లాడుతూ చేతుకి అందకుంట పోతున్న పంటను చూసి విలపిస్తున్న రైతన్నను చూసి చలించి మండలంలోని కల్హేర్ మండలంలోని మార్డి,కృష్ణపూర్, ఇంద్రనగర్,కల్హేర్ గ్రామాలలో సుమారు 1000 ఎకరాలకు పైగా వరి మరియు జొన్న పంట సాగునీరు లేక మరియు బోరు బావుల దగ్గర కూడా నీరు లేక ఎండి పోవటం జరిగింది.రైతుకు సుమారు ఎకరాకు 30వేల రూపాయల వరకు నష్టం జరుగుతుంది.కనుక అధికారులు స్పందించి నల్లవాగులో సరిపడ నీరు ఉన్న చివరి ఆయకట్టు వరకు నీటిని అందించక పోవటం వలన రైతన్నలు గోస పడుతున్నారని వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను కాపాడుకోవాలి అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రే నాయక్, కృష్ణపూర్ తాజా మాజి సర్పంచ్ కిష్టారెడ్డి, ఆకుల రాములు, కుమ్మరి భూమయ్య, చెన్నారెడ్డి, తుకారం, గుర్రపు జ్ఞానేశ్వర్, రమేష్, శ్రీనివాస్, అనుమల తుకారాం, సైదులు, రైతు సోదరులు నాయకులు పాల్గొన్నారు.

# కేరళ లో మరోమారు నిఫా వైరస్ విజృంభణ.. హై రిస్క్‌లో ఐదు జిల్లాలు..!



**సత్యమేవజయతే తెలంగాణ** కేరళలో నిపా వైరస్ ముప్పు మరోసారి పొంచి ఉంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఐదు జిల్లాలుకోజికోడ్, మలప్పురం, కన్నూర్, వయనాడ్ మరియు ఎర్నాకుళం జిల్లాలను జూనోటిక్ ఇన్ఫెక్షన్లకు హాట్‌స్పాట్‌లుగా ఆరోగ్య శాఖ గుర్తించింది. రాష్ట్రంలోని ఈ 5 జిల్లాల్లో ప్రభుత్వం ప్రత్యేక అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో తొలిసారిగా ఈ వైరస్ వినాశనం 2018 సంవత్సరంలో కనిపించింది.

తరువాత 2019, 2021, 2023, 2024, ఇప్పుడు 2025 లోనూ కేసులు వెలుగులోకి వచ్చాయి.

అటువంటి పరిస్థితిలో ఈ వైరస్ ఎంత ప్రమాదకరమైనదో, దాని లక్షణాలు ఏమిటో తప్పనిసరిగా తెలుసుకోవాల్సిందే..

నిపా వైరస్ అంటే ఏమిటి?:

ఇది జూనోటిక్ వైరస్. జూనోటిక్ వైరస్‌లు జంతువుల నుండి మానవులకు వ్యాపించే వైరస్‌లు. నిపా వైరస్ ప్రధానంగా గబ్బిలాలు, పందుల ద్వారా మానవులకు వ్యాపిస్తుంది. కానీ ఒకసారి ఒక వ్యక్తి దీని బారిన పడితే, అది వ్యక్తి నుండి వ్యక్తికి సంపర్కం ద్వారా వేగంగా వ్యాపిస్తుంది. 1998లో మలేషియాలో తొలిసారిగా నిపా వైరస్ కేసు నమోదైంది. ఇది పందుల నుండి మనుషులకు వ్యాపించిందని నిర్ధారించబడింది. భారతదేశంలో 2001, 2018లో నిపా కేసులు పెద్ద సంఖ్యలో నమోదయ్యాయి.

నిపా వైరస్ లక్షణాలు:

నిపా వైరస్ ఇన్ఫెక్షన్ మొదట్లో సాధారణ జ్వరంలా అనిపించవచ్చు. అయితే, దీనికి సరైన చికిత్స చేయకపోతే అది తీవ్రమైన రూపాన్ని తీసుకుంటుంది.

నిపా వైరస్ ప్రారంభ లక్షణాలు అధిక జ్వరం, తలనొప్పి కావచ్చు. ఊపిరితిత్తులపై నిపా ప్రభావం కారణంగా రోగికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు.

నిపా వైరస్ సోకిన వ్యక్తి గందరగోళం, భ్రమలు, అపస్మారక స్థితి వంటి సమస్యలను కూడా ఎదుర్కొంటాడు.

నిపా వైరస్ తీవ్రమైన లక్షణాలలో మూర్ఛ, కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంటుంది.

నిపా వైరస్ నివారణ చిట్కాలు:

నిపా వైరస్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి మీ చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

నిపా వైరస్ సోకిన వ్యక్తి నుండి తగినంత దూరం పాటించడం ముఖ్యం.

నిపా వైరస్ వ్యాప్తికి కారణమైన జంతువుల నుండి దూరం పాటించడం కూడా ముఖ్యం.

నిపా వైరస్ సంక్రమణ లక్షణాలను మీరు గమనించినట్లయితే, ఆలస్యం చేయకుండా వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

ముఖ్య గమనిక....ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఈ చిట్కాలను పాటిస్తే.. ఎంతటి గార పట్టిన దంతాలు అయినా తెల్లగా మారాల్సిందే..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు దంతాలు తెల్లగా మెరిసిపోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ కొందరికి దురదృష్టవశాత్తూ చిన్నతనం నుంచే ఫ్లోరోసిస్ సమస్య ఉంటుంది. కొందరికి మాత్రం సరిగ్గా దంతాలను తోమకపోవడం వల్ల, పలు ఇతర కారణాల వల్ల దంతాలు పసుపు రంగులోకి మారుతుంటాయి. అయితే నిత్యం పలు చిట్కాలను పాటించడం ద్వారా ఎంతటి పసుపు రంగులో ఉండే దంతాలను అయినా సరే తెల్లగా మార్చుకోవచ్చు. తెల్లగా ఉండే దంతాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు, నలుగురిలోనూ ఎలాంటి జంకు లేకుండా నవ్వేలా చేస్తాయి. దంతాలు తెల్లగా మారాలంటే పాటించాల్సిన ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆయిల్ పుల్లింగ్..

పూర్వకాలంలో మన పెద్దలు రోజూ ఆయిల్ పుల్లింగ్ చేసేవారు. ఇప్పుడు ఈ పద్ధతిని ఎవరూ పాటించడం లేదు. కానీ దంతాలు, నోరు, చిగుళ్ల ఆరోగ్యానికి ఆయిల్ పుల్లింగ్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను నోట్లో పోసుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయాలి. నోట్లో అణువణువూ ఆ నూనెను తిప్పుతూ పుక్కిలించాలి. ఈ విధంగా రోజూ చేయాలి. కొబ్బరినూనెలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లను, క్రిములను తొలగిస్తాయి. దీంతో నోటి దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తొలగిపోతుంది. అలాగే దంతాలపై పేరుకుపోయి ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. చిగుళ్లు కూడా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

బేకింగ్ సోడా, నిమ్మరసం..

బేకింగ్ సోడా, నిమ్మరసం కలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవాలి. ఇది సహజసిద్ధమైన పేస్ట్‌లా పనిచేస్తుంది. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. దంతాలపై ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారుతాయి. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను ఉపయోగించి కూడా దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. ఇందుకు గాను మార్కెట్‌లో లభించే యాక్టివేటెడ్ చార్ కోల్‌ను వాడాలి. మనం కర్రను మండించగా వచ్చే బొగ్గును వాడకూడదు. మార్కెట్‌లో మనకు ప్రత్యేకంగా యాక్టివేటెడ్ చార్ కోల్ లభిస్తుంది. దీన్ని పొడిలా చేసి నీటితో కలిపి పేస్ట్‌లా చేసి దాంతో దంతాలను తోముకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే దంతాలు తెల్లగా మారుతాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది.

పసుపు, ఉప్పు, ఆవనూనె..

పసుపు, ఉప్పు, ఆవనూనెలను సమాన బాగాల్లో తీసుకుని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవచ్చు. ఈ మిశ్రమంలో శక్తివంతమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోటి దుర్వాసన నుంచి విముక్తిని అందిస్తాయి. దంతాలపై ఉండే పాచి, గారను తొలగించి దంతాలు తెల్లగా మారేలా చేస్తాయి. ఈ మిశ్రమాన్ని ఉపయోగించాక శుభ్రంగా నోటిని కడుక్కోవాలి. లోపలికి మింగకూడదు. అలాగే దంతాలను తెల్లగా చేయడంలో స్ట్రాబెర్రీ, బేకింగ్ సోడా మిశ్రమం కూడా బాగానే పనిచేస్తుంది. ఒక స్ట్రాబెర్రీని బాగా నలిపి పేస్ట్‌లా చేసి అందులో కాస్త బేకింగ్ సోడా వేసి కలపాలి. ఈ మిశ్రమంతో దంతాలను తోముతూ ఉంటే కొద్ది రోజుల్లోనే దంతాలు తెల్లగా మారుతాయి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. నోరు, చిగుళు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

# ఎండుతున్న పొలాలు..

## బోరుమంటున్న రైతులు



**సత్యమేవ జయతే – రామాయంపేట** రామాయంపేట : రామాయంపేట మండల వ్యాప్తంగా వరి పొలాలు ఎండిపోతున్నాయి. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు సరిగా పోయడం లేదు. మరోవైపు కరెంటు కోతలు తీవ్రమయ్యాయి. దీంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి ఇలా నీటి, విద్యుత్ సమస్య రావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు.

**ఎన్నడూ ఎండని బోరు ఎండిపోయింది**

కొన్ని సంవత్సరాలుగా ఎన్నడూ బోరు బావి సమస్య రాలేదు. 586 ఫీట్లలో ఉన్న బోరు సైతం నీళ్లు పోయడం లేదు. చుట్టుపక్కల గడి చెరువు, మొగల్ కుంట, పటేల్ కుంట ఉన్నాయి. వీటిలో నీరు ఉంటే బోర్లు సక్రమంగా నీళ్లు పోసేవి. కెనాల్ వచ్చినప్పటికీ కొద్ది వ్యవసాయ భూములకు నీరు అందుతుంది. కెనాల్ ద్వారా వ్యవసాయ పొలాలకు నీరు అందించకపోయినా.. చెరువులు, కుంటలు నింపిఏత బాగుంటుంది.

**యువరైతు శ్రీకాంత్ రెడ్డి, ప్రగతి ధర్మారం**

**ఇలాంటి సమస్య ఎన్నడూ చూడలేదు..**

కాంగ్రెస్ అంటేనే కష్టాలు అన్నట్టు తయారయింది. కేసీఆర్ పాలనలో ఎప్పుడు కూడా ఇలాంటి సమస్య రాలేదు. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటడం, మరోవైపు కరెంటు కోతలు ఎక్కువ కావడం పట్ల అనేక ఇబ్బందులు పడుతున్నాం. కరెంట్ కోతల వల్ల వ్యవసాయ బోరు బావుల వద్ద ఉండాల్సిన దుస్థితి నెలకొంది. అటవీ ప్రాంతం కాబట్టి రాత్రి వేళలో అటవీ జంతువుల నుండి ప్రమాదం కలిగే అవకాశం ఉంది. రైతుల దేవుడు కేసీఆర్ ఉన్నంతకాలం ఒక్కరోజు కూడా వ్యవసాయంతో పాటు, తాగునీటి సమస్య రాలేదు.

**రైతు నరసయ్య, శివాయిపల్లి**

**– రైతుల పట్ల పట్టింపే లేదు..**

ఒకవైపు పంటలు చేతికి వచ్చే సమయంలో బోరు బావుల్లో నీటి సరఫరా తగ్గడం చాలా బాధగా ఉంది. రైతుల గోస పట్టించుకునే నాధుడు కరువయ్యారు. గతంలో ఎప్పుడు కూడా ఇలాంటి సమస్య రాలేదు. పొలాలకు సరిగా నీరు అందక పగలు రాత్రి అనే తేడా లేకుండా బోరు మోటర్లను నడిపిస్తుండటంతో అవి కాలిపోతున్నాయి. వీటిని మరమ్మతు చేయించి తెచ్చేసరికి పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది.

రైతులు ఎరుకల రాములు, టంకరి బాలయ్య, సుతారిపల్లి

# గిరిజనులు తాగు నీటి కోసం పడుతున్న కష్టం ఇదీ.. హరీశ్‌రావు ట్వీట్



**సత్యమేవ జయతే – ఆదిలాబాద్** ఆదిలాబాద్ : మండుటెండలు రాకముందే.. తెలంగాణ వ్యాప్తంగా తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఈ తాగునీటి కష్టాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం చింతకర్ర గ్రామ గిరిజనులు తాగు నీటి కోసం పడుతున్న కష్టం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నామని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వేసవి వేళ మారుమూల ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు.

భుజాలు కాయలు కాసేలా బిందెలు మోస్తూ, వాగులు, వ్యవసాయ బావుల నుండి నీళ్ళు తెచ్చుకునే దుస్థితిని కల్పించింది. పథకాలు అమలులో వైఫల్యం.. పరిపాలనలో వైఫల్యం.. చివరకు కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# పేద కుటుంబాలకు కొండంత అండ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి .




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్. మార్చి 7 ....... తాండూర్ నియోజకవర్గం.బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బషీరాబాద్ మండలానికి చెందిన 98 మంది లబ్ధిదారులకు రూ.98,11,368 విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దల ను అదుకుటుదని అన్నారు...

# మంచినీళ్లతో బైక్ కడిగినందుకు వేయి రూపాయల ఫైన్ వాటర్ వర్క్స్ ఎండీ



**సత్యమేవజయతేబితెలంగాణ** మంచినీళ్లతో బైక్ కడిగినందుకు ఓ వ్యక్తికి వేయి రూపాయల ఫైన్ వేసిన వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 78 మీదుగా వెళ్తుండగా బైక్ కడుగుతున్న వ్యక్తిని గమనించి ఫైన్ వేసిన అశోక్ రెడ్డి వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో హైదరాబాద్ లో నీటికి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రజలు నీటిని వృధా చేయవద్దని విజ్ఞప్తి

# హైదరాబాదులో పిల్లల అమ్మకాల కేసులో కీలక సూత్రధారి వందన అరెస్టు



సత్యమేవజయతేతెలంగాణ అహ్మదాబాద్ నుంచి పిల్లల్ని తెచ్చి హైదరాబాద్‌లో అమ్మిన వందన..
నలుగురు బ్రోకర్లకు నలుగురు పిల్లలను అమ్మిన వందన..
ఒక్కో చిన్నారిపై రూ.5 లక్షలు వసూలు చేసిన వందన..
అహ్మదాబాద్‌కు చెందిన వందనను అరెస్ట్ చేసిన రాచకొండ పోలీసులు హైదరాబాద్ తీసుకొచ్చి రిమాండ్ చేసి 5 రోజుల కస్టడీ కోరిన పోలీసులు.

## ఆప్తులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నిజాంపేట మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన శ్రీనివాస్ ముదిరాజ్ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ సర్పంచ్లు మాణిక్ రెడ్డి, వెంకటేశం,సుదాములు,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్,గ్రామ పార్టీ అధ్యక్షులు శేఖర్,శ్రీనివాస్ రెడ్డి,పరమేష్,రమేష్,ఇర్మన్ నాయక్,భారతి,నర్సింలు తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు



సత్యమేవజయతేబితెలంగాణ లి రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఝా
వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్
ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూశర్మ
కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర
నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయిచైతన్య
కరీంనగర్ సీపీగా గౌస్ ఆలం
ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్
నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్
భువనగిరి డీసీపీగా అక్షాన్ష్ యాదవ్
సంగారెడ్డి ఎస్పీగా పంకజ్ పరితోష్
సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్
వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్
మంచిర్యాల డీసీపీగా భాస్కర్
పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్
సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి
సూర్యాపేట ఎస్పీగా నరసింహ
సీఐడీ ఐజీగా ఎం.శ్రీనివాసులు
సీఐడీ ఎస్పీగా పి.రవీందర్
ఎస్ఐబి ఎస్పీగా వై.సాయిశేఖర్
అడిషనల్ డీజీపీ (పర్సనల్)గా అనిల్‌కుమార్
ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీగా చేతన

## పేద వికలాంగునికి అండగా నిలిచిన గడ్డం ఎల్లమ్మ ఎల్లయ్య అనసూయ క్రిష్ణ (గ్యాక్) మెమొరియల్ చారిటబుల్ ట్రస్ట్. ......



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్....వికారాబాద్ రూరల్ మండలం పీలారం గ్రామానికి చెందిన తలారి భీమయ్య పదకొండు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయాడు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని స్పీకర్ అధికార నివాసంలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కలిసిన భీమయ్య తనకు కృత్రిమ కాలును అమర్చుకోవడానికి సహాయం చేయాలని విన్నవించుకోగా రూ. 50,000 గ్యాక్ ట్రస్ట్ ద్వారా స్పీకర్ ప్రసాద్ కుమార్ అందించారు.మానవత్వంతో తనకు సహాయంచేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్ కు ధన్య వాదాలు తలారి భీమయ్య తెలిపాడు ...

# నారింజ పండు తొక్కలతో ఇన్ని లాభాలు



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
నారింజ పండ్లను తినడం వల్ల ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నారింజ పండ్లను తింటే శరీరం విటమిన్ డిని తయారు చేసుకుంటుంది. అలాగే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా చూస్తాయి. నారింజ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే నారింజ పండ్లే కాదు వీటి తొక్క కూడా మనకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ఇకపై మీరు ఎప్పుడు నారింజ పండ్లను తిన్నా తొక్కను పడేయకండి. దాంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

మలబద్ధకాన్ని తగ్గిస్తుంది..
నారింజ పండు కన్నా దాని తొక్కలోనే విటమిన్ సి అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ పండ్ల తొక్కను వేసి తయారు చేసిన నీళ్లను తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. నారింజ పండు తొక్కలో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మన జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. మలబద్దకం రాకుండా చూస్తుంది. జీర్ణాశయం, పేగులను ప్రశాంతంగా ఉంచుతుంది. దీంతో పొట్టలో కలిగే అసౌకర్యం తగ్గుతుంది. అలాగే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను రాకుండా చూస్తుంది.

అధిక బరువు తగ్గుతారు..
అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి నారింజ పండు తొక్కలు ఎంతో మేలు చేస్తాయి. ఈ తొక్కలను వేసి మరిగించిన నీళ్లను తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో బరువును ఆరోగ్యకరమైన రీతిలో తగ్గించుకోవచ్చు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గడం లేదని విచారించే వారు ఒక్కసారి ఈ చిట్కాను ప్రయత్నించి చూడండి. కచ్చితంగా బరువు తగ్గుతారు. నారింజ పండు తొక్కలు అరోమా థెరపీగా కూడా పనిచేస్తాయి. ఈ తొక్కలను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట వీటి వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి నిద్ర త్వరగా పడుతుంది. గాఢ నిద్రలోకి జారుకుండారు. నిద్రలేమి తగ్గుతుంది.

ఇంటి శుభ్రతకు..నారింజ పండు తొక్కలతో మన ఇంటిని సైతం శుభ్రం చేసుకోవచ్చు. ఈ తొక్కలను మిక్సీలో వేసి పేస్ట్‌లా చేసి రసం తీయాలి. అందులో కాస్త వెనిగర్ కలిపి ఆ మిశ్రమాన్ని బాటిల్‌లో పోసి స్ప్రే చేస్తుంటే ఎలాంటి మరకలు అయినా సరే పోతాయి. ముఖ్యంగా కిచెన్ బండపై పడిన మరకలను ఇలా సులభంగా వదలగొట్టవచ్చు. సింక్ మీద ఈ స్ప్రే చేస్తుంటే దుర్వాసన రాకుండా ఉంటుంది. నారింజ పండు తొక్కలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లలో కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఇది మీరు రోజూ తాగే టీ లేదా కాఫీకి చక్కని ప్రత్యామ్నాయం అవుతుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నారింజ పండు తొక్కలను ఎండబెట్టి పొడిగా చేసి కూడా ఉపయోగించవచ్చు. ఇలా ఈ తొక్కలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా ...

## - ఆర్య బ్రాహ్మణ ఫ్యూడల్ వ్యవస్థలో స్త్రీలపై అణచివేత!!



సమాజ పరిణామ క్రమంలో తల్లి గుర్తింపుగా గల మాతృ స్వామికి వ్యవస్థ ప్రపంచ దేశాలలో వలెనే మనదేశంలోనూ వున్నది.అన్నీ తానే అయి ఎంతో బాధ్యతాయుతంగా ఆదిమ మాతృ స్వామిక సమూహాలను నడిపించిన చరిత్ర స్త్రీలకు వున్నది.

ఆహార సేకరణ దశలో వున్న మానవ సమూహాలకు వ్యవసాయాన్ని కనిపెట్టి ఆహార ఉత్పత్తిని, స్థిరనివాస పరిస్థితిని కల్పించింది స్త్రీ లే ననేది ఇతిహాసపు చీకటి కోణంలో దాచేస్తే దాగని చారిత్రక యదార్ధ సత్యం.

మనదేశంలో రామాయణ కథాకాలం నాటికి కూడా వునికిలో వున్న మాతృ స్వామికి వ్యవస్థను అప్పుడే బలపడుతున్న ఆర్య బ్రాహ్మణికల్ ఫ్యూడల్ పితృ స్వామిక పురుషాధిపత్య సమాజం అణచివేతకు గురి చేసింది.

ఈ పితృ స్వామికి అణచివేతకు వ్యతిరేకంగా రామాయణ కథాకాలంలో పోరాడిన తాటకి, శూర్పణఖ, జటాయు,హిడింబిణి యిత్యాడి ఆదిమ మాతృస్వామిక సమాజపు నాయకా మణులు తమ ప్రాణాలను సైతం అర్పించారు. బ్రాహ్మణీయ ఫ్యూడల్ పితృస్వామిక పురుషాది పత్యపు సమాజం వీరికి రాక్షసులనే పేరు పెట్టింది.

ఆ కాలం నుండి స్త్రీలను భౌతికంగానే కాకుండా బౌద్ధికంగా కూడా అణిచివేతకు గురి చేశారు. శాశ్వతంగా స్త్రీ - పురుషులకు లొంగు ఉండే విధంగా శాస్త్రాలను, ధర్మాలను, నీతి సూత్రాలను, పాతివ్రత్యం, పతిభక్తి యిత్యాది పురుషాధిపత్యపు భావజాలాన్ని స్త్రీల మెదళ్ళ నిండా దట్టించారు. తరతరాలుగా ఈ భావజాలంతో స్త్రీ మగ్గిపోతూనే వుంది. దైవాన్ని, మతాన్ని జతచేసి అత్యంత పకడ్బందీగా మార్మికవాదంతో సమాజ ఆమోదాన్ని సంపాదించారు.

తల్లే గుర్తింపుగా గల మాతృసామిక సమాజంలో మానవ సమూహాలకు రక్షణగా నిలిచిన ఎల్లమ్మ, మారెమ్మ , నూకాలమ్మ, పోచమ్మ, ఆటలమ్మ పైడమ్మ, పోలేరమ్మ, చౌడమ్మ, అంకాలమ్మ, పేరంటాలమ్మ, మైసమ్మ, ముత్యాలమ్మ, సత్తెమ్మ, తలుపులమ్మ, పెద్దమ్మ, సమ్మక్క, సారక్క యిత్యాడి నాయకా మణులు ప్రజల మన్నలను పొంది దేవతలుగా పేరొంది ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి చనిపోయిన తర్వాత కూడా నేటికీ ప్రజల నుండి పూజలందుకుంటున్నారు.

ఆర్యుల రాక నుండి మనదేశంలో ప్రజలను మాతృ స్వామిక ఆచారాల నుండి పిత్రుస్వామిక ఆచారాలకు మళ్ళించటానికి జరిగిన ప్రయత్నాలు విశేషంగా దౌర్జన్యపూరితమైనవి. కుటిల బ్రాహ్మణ మార్మిక, మాయావాదంతో కూడుకున్నవి. ప్రపంచంలో ఇటువంటి దౌర్జన్యాలు ఇటువంటి మాయా మర్మాలు మరెక్కడా జరగలేదు. అయితే మాతృ స్వామిక ఆచారాలకు పితృ స్వామిక ఆచారాలకు మధ్య పెక్కుచోట్ల చరిత్రలో ఘర్షణలు జరిగాయి. భారతదేశంలో స్త్రీని అమానుషంగా హింసించి, ఆమెను ఘోరంగా అవమానించడం జరిగింది. బలమైన శక్తి సామర్థ్యాలు కలిగిన స్త్రీని ఏమీ చేతకాని అల్పురాలిగా,అబలగా ఈ బ్రాహ్మణ భావజాలం లొంగుబాటుకు గురిచేసింది. పురుషుడికి ఒక న్యాయం స్త్రీ కి ఒక న్యాయ అవతరించాయి.

పాతివ్రత్యం, పతిభక్తి ఆమె నెత్తిన రుద్దారు. సత్యనారాయణ వ్రతాలు,గౌరీ పూజలు, దీక్షలు,ఉపవాసాలు, ఒక్కపొద్దులు,అర్చనలు అన్నీ భర్త యోగ క్షేమాల కోసమే చేయాలన్నారు.భర్త యోగ క్షేమాలే భార్యకు సుమంగళం అన్నారు.భర్త మరణిస్తే భార్య ఐదోతనం కోల్పోతుంది సమాజంలో గౌరవం,విలువ పోతుందన్నారు.

కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత,శయనేషు రంభ లాగ వుండే స్త్రీయే ఉత్తమమైన ఇల్లాలన్నారు. సతీ సహగమనం పేరిట బలవంతంగా చచ్చిన మగవానితో కలిపి కాల్చిపారేశారు. బాల్య వివాహాల ద్వారా ముక్కు పచ్చలారని పసిపిల్లలకు వివాహాలు చేసి వారికి ప్రాయం రాకముందే ఆ భర్త చనిపోతే విధవలను చేసి గుండు గీసి మూల కూర్చోబెట్టారు. ముండా అన్నారు. ముఖం చూస్తే పాపం అన్నారు. ఎదురు వస్తే అరిష్టమన్నారు. అశుభానికి సూచిక అన్నారు. స్త్రీకి పునర్వివాహం లేకుండా చేశారు.నిండు జీవితం బుగ్గిపాలు చేశారు.

పురుషులు ఎన్ని వివాహాలైనా చేసుకోవచ్చు అన్నారు. పురుషుడు వ్యభిచరిస్తే అది అతని రసికత, మగటిమ అన్నారు.ఎంత ఎక్కువమంది స్త్రీలతో అక్రమ సంబంధాలు వుంటే అతనిని అంత గొప్పవాడిగా కీర్తించారు.యుగపురుషుడన్నారు.వీటి ఆమోదం కోసం అనగనగా ఒకరాజు ఆ రాజుకు ఏడుగురు భార్యలు లాంటి కట్టుకథలు,శ్రీకృష్ణుని పాత్రను సృష్టించి అతని రాసలీలలు,రాస (రోత) క్రీడలను గొప్పవి చేసి భావజాలరంగంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఆ పనే స్త్రీలు చేస్తే పతిత, భ్రష్ట, కులట,వ్యభిచారి,కామ పిశాచి,లం..,అని నీచమైన పదజాలం వాడారు.

భర్త త్రాగుబోతు,వ్యభిచారి, శాడిస్టు, పరమనీచుడు, దుర్మార్గుడైనప్పటికి భర్తే దైవ సమానుడని, తాళ్లి కట్టిన తరువాత తనువు చాలించేవరకు భర్త కాళ్ళ వద్ద పడి వుండి పాద పూజ చేసుకుంటూ బ్రతకడమే స్త్రీ జన్మకు పరమార్థమని ,మోక్ష మని ఆమె వ్యక్తిత్వాన్ని పూర్తిగా ధ్వంసం చేసి పురుషుడికి స్త్రీ ని ఎదురు తిరగని బానిసగా కట్టి పడేశారు.

భర్తను వదిలేసిన స్త్రీని బరితెగించిన ఆడదిగా, బజారుదానిగా, నీచురాలిగా చిత్రీకరించి మానసిక హింసకు గురి చేశారు. భర్త తోడులేని ఆడది వంటరిగా బ్రతకటం కష్టమన్నారు. ఒంటరిగా వున్న ఆడది ప్రతి వాడికి లోకువే ననే విధంగా భయపెట్టి కోలుకోలేని దెబ్బతీశారు. పుట్టెడు కష్టాలతో ,దుఃఖం తో వున్న స్త్రీని కడుపులో పెట్టుకొని కాపాడాల్సిన సమాజం చీత్కారాలకు, ఈసడింపులకు గురి చేసింది. నీచమైన ఈ సమాజం చూసే నీచపు చూపులకు, సూటి పోటీ మాటలకు భయపడి కన్నవారు, తోడబుట్టిన వారు కూడా కర్కశంగా మారుతున్నారు. రూపంలో స్త్రీ గానే వుంచి సారంలో పురుషాధిపత్యపు దోపిడీ భావజాలంతో స్త్రీల మెదళ్ళ లను నింపివేశారు. ఆడదానికి ఆడదే శత్రువు అన్న భావనను కలిగించారు.

కుష్టి రోగి అయిన భర్తను బుట్టలో కూర్చుండ పెట్టుకొని మరో ఆవిడ వద్దకు నెత్తిన మోసుకుపోయిన సతీ సుమతి స్త్రీలకు ఆదర్శమన్నారు. సతీ సావిత్రి, సతీ అనసూయ, సతీ సక్కుబాయి, తార , మండో దరి, అహల్య, సీత లాంటి వారిని ఉత్తమ ఇల్లాలైన స్త్రీలకు ప్రతీకలుగా చూపించి పతివ్రతలు అంటే అలా వుం డాలని చెప్పారు.

జూదంలో పందెంగా పణంగా పెట్టిన, అప్పులకు వేలంలో తెగ నమ్మిన, అనుమానంతో నిండు చూలాలను కారడవులకు పంపించిన, తనకు ఏ పాపం తెలియకపోయినా శిలగా శపించబడ్డా ం నోరు మెదపకుండా భరించాలనే భావనను కల్పించడానికి ద్రౌపది , చంద్రమతి, అహల్య, సీతవంటి స్త్రీ పాత్రల ద్వారా ధర్మాన్నివల్లించారు.కట్టుదిట్టమైన ఆచారాలను బలమైన సాంప్రదాయాలను ప్రవేశపెట్టారు,పురాణాలు,ఇతిహాసాలు,శాస్త్రాల కథల ద్వారా ప్రచారంచేశారు.

భర్త వ్యసనపరుడై బజారున పడితే అతగాడి పరువు ప్రతిష్టలను కాపాడే బాధ్యతను భార్యలపై వుంచిందీ సమాజం. భర్త తన చెడు ప్రవర్తన ద్వార పరువు, ప్రతిష్ఠలు పోగొట్టుకుంటే వాటిని కాపాడే బాధ్యతను భార్య లపైవుంచిదీ సమాజం.అలా చేయడం గుణవతి, ధర్మపత్ని, మహా ఇల్లాలి యొక్క ధర్మంగా ప్రచారం గావించారు. గత కాలపు సాహిత్యం నిండా స్త్రీని అన్ని విధాల అణిచివేతకు, హింసకు , బానిసత్వానికి గురిచేసే కుటిల నీతి వ్రాయబడింది.

పురుషాధిక్యతను చాటి చెప్పుకోవడానికి పతిభక్తి సూత్రాన్ని పాతివ్రత్యపు ధర్మాలను కనిపెట్టారు. మాతృ స్వామిక సామాజిక వ్యవస్థపై, దాని ఆచారాలపై ఈ పతిభక్తి సూత్రాలతో మొట్టమొదట చావుదెబ్బ తీశారు. పతి భక్తితో పాటు వైదవ్యం కూడా వచ్చి చేరి స్త్రీల జీవితం దుఃఖభరితం గావించబడింది. పాతివృత్యంతో పాటు వ్యభిచారం పుట్టింది. పాప పుణ్యాలు, ధర్మా ధర్మాలు,పితృ స్వామిక సమాజాన్ని అనుసరించే వచ్చాయి .

స్త్రీ నిలుచుంటే తప్పు,కూర్చుంటే తప్పు,నవ్వితే తప్పు, ఎవరితోనైనా మాట్లాడితే తప్పు ,అందంగా ఉంటే తప్పు,చివరికి ఆమె బ్రతకడమే తప్పు .మతం పేర ,దైవం పేర ధర్మాలు వల్లించి స్త్రీని ఇంత హీన స్థితికి దిగజార్చిన ఈ మనువాద బ్రాహ్మిణికల్ పితృస్వామిక వ్యవస్థ స్త్రీని గౌరవిస్తున్నట్లు ,పూజిస్తున్నట్లు నటిస్తుంది. కానీ ఇదంతా వట్టి బూటకం.

ఒక ప్రక్కన బ్రాహ్మనీయ ఫ్యూడల్ సమాజం స్త్రీని పాతివ్రత్యపు బంధనాలతో కట్టిపడేసి అదేసమయంలో సామ్రాజ్యవాదంతో పీఠ ముడి వేసుకొని వ్యాపారానికి ఆమె ప్రతి అవయవాన్ని వినియోగించుకోవడానికి సిద్ధపడుతుంది. సిమెంట్ బస్తాలనమ్మటానికి, బీడీలు ,బ్లేడ్లు, రేజర్లు,క డ్రాయర్లు వంటి సరుకులు కొన మని చెప్పడానికి వస్తువుల అమ్మకాలకు ,వేల కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలకు ,రాజకీయ అధికారానికి ఒకటేమిటి ప్రతిదానికి ఆడవారిని అంగడి సరుకుగా, ఆట బొమ్మగా వాడుకుంటున్నారు. ఆధునిక సమాజంలో స్త్రీ కేవలం భోగ వస్తువుగా, విలాసపు సరుకుగా మార్చబడింది . ఈ దేశపు స్త్రీల సౌందర్యం కమ్చి లతో కొలవబడ్డది.విపణిలో వెలకట్టబడ్డది.

ఉత్పత్తి సాధనాలు పురుషుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. పితృ స్వామిక వ్యవస్థలో ఆమె ఆర్థికంగా విలువను కోల్పోయింది. పురుషాధిపత్యపు సమాజం ఆమె ఘనతను తగ్గించడానికి చాలా దుర్మార్గమైన కుట్రలు చేసింది. క్రూరమైన విధానాలు అవలంబించబడ్డాయి. ఆమె కట్టు బానిసలా జీవించే స్థితికి దిగజార్చబడింది. పురుషుని వంశాన్ని వృద్ధిచేయడానికి పిల్లలను కనే యంత్రంగా ఆమెను మార్చేశారు.ఇంటికే పరిమితం చేశారు.ఇంటిపని ని విలువలేనిదిగా దిగజార్చారు. ఆమె శ్రమకుగాని, కష్టానికి గాని, విలువ లేకుండా పోయింది.చదువుకు,సంపాదనకు జ్ఞానానికి దూరం చేశారు.

త్యాగమూర్తి, శీలవతి, పుణ్యవతి, గుణవతి,అన్నపూర్ణ , పతివ్రతా శిరోమణి ,పరమ సాధ్వి, మాతృమూర్తి అని మనం నాజూకుగా వాడే పదాల వెనుక ఎంత దుఃఖం, ఎంత వేదన, ఎంత చాకిరి, ఎన్ని అవమానాలు, ఎంత హింస, ఎన్ని రకాల చిత్రవధ లు స్త్రీలు అనుభవించారో చెప్పనలవి కాదు ,రాయ వీలు కాదు .స్త్రీల ఔన్నత్యాన్ని ధ్వంసం చేసి ఆ సమాధిపై హిందూత్వ సంస్కృతి పేరిట నగిషీలు చెక్కారు.

ఆర్య బ్రాహ్మణికల్ పురుషాధిపత్య ఫ్యూడల్ సమాజంలో సృష్టించబడ్డ మగ దేవుళ్ళకు ఆదిమ మాతృ స్వామిక సమాజపు ప్రతీకలైను స్త్రీ దేవతలను భార్యలుగా చేసి పురాణాల కట్టుకథల అల్లికలు వేశారు.తద్వారా ఈ దేశపు మూలవాసుల సంస్కృతీ సాంప్రదాయాలను ధ్వంసం చేసి తమవైన బ్రాహ్మిణికల్ సంస్కృతీ సాంప్రదాయాలను నెలకొల్పారు.

సంపదలకు అధిపతి ఆడదైన లక్ష్మీ అన్నారు . కానీ సంపదను ఆమె చేతిలో లేకుండా చేశారు. చదువుల తల్లి సరస్వతి అన్నారు. కానీ ఆడది చదవటానికి వీలు లేదు విజ్ఞానానికి అనర్హురాలని శాస్త్రాలు రాశారు. ఓర్చుకోలేనంత బాధలకు, హింసలకు గురి చేసి ఓర్పుకి భూదేవత అన్నారు.ఓర్చుకోలేక ఎదురు తిరిగితే బరితెగించిందని బూతులు తిట్టారు. పిల్లలు పుట్టడం అనేది ఒకానొక ప్రకృతి సహజ సిద్ధమైన కార్యక్రమం .దానికి మాతృత్వం అనే ముద్దు పేరు పెట్టి మాతృమూర్తిగా కీర్తించారు . తల్లి అవ్వడాన్ని సెంటిమెంటలైజ్ చేసిన పితృ స్వామిక భావజాలం పిల్లల పెంపకం, ఆలనా పాలనల బాధ్యతలను తల్లిపై మోపడం పకడ్బందీగా, కుట్రపూరితంగా జరిగిందనేది భావోద్వేగాలకు అతీతంగా అర్థం చేసుకోవాల్సిన విషయం.

భారతదేశం వేద భూమని ,వేదాలు, పురాణాలు మనకు ఆదర్శమని, మార్గ నిర్దేశికమని గొప్పగా చెప్పుకుంటాం. ఈ వేదాలు, ఈ పురాణాలు స్త్రీల గురించి ఏం చెప్పాయంటే... భర్త చితి పైకెక్కి భార్య సహగమనం చేయడాన్ని గొప్పగా వర్ణించాయి . స్త్రీలను అబద్దాలు పుట్టలని చెప్పాయి. అందమైన ఆడదాన్ని నమ్మవద్దని , మగవారిని వశం చేసుకొని స్త్రీలు తమ పనులు సాధించుకుంటారని నిందలు వేశాయి. సొంత వ్యక్తిత్వం స్వతంత్రంగా ఆలోచించడానికి వీలులేదని శాసించాయి. పవిత్ర గ్రంథాలని చెప్పబడుతున్న బైబిల్, ఖురాన్ కూడా స్త్రీలను నీచంగానే చూశాయి. స్త్రీ నరకానికి ద్వారమన్నాయి. స్త్రీ పాపాల పుట్టని, సాతాను రూపమనీ అన్నాయి. పురుషుడు స్త్రీని ఎప్పుడు అనుమానిస్తూ, దండిస్తూ వుం డాలని లేకుంటే అదుపాజ్ఞలలో వుండరని చెప్పాయి. ఏ మతం ఏ దేవుడు కూడా స్త్రీకి ఉన్నతమైన స్థానం ఇవ్వలేదు. నిందలకు, అవమానాలకు, అనుమానాలకే గురి చేసాయి.

ఇవన్నీ స్త్రీలు, పురుషులు అనే రెండు జాతుల మధ్య (లింగాలు) వైరుధ్యాలుగా, తగాదాలుగా, గొడవలుగా మనకు పైకి కనిపిస్తాయి. కానీ వాస్తవంగా సారాంశంలో వీటన్నిటికీ పునాదిగా వున్నది ప్రస్తుతం అమలులో వున్న సామాజిక వ్యవస్థ. ఇది అర్ధ భూస్వామ్య, అర్ధవలస, కులవర్గ సమాజంగా వున్నది. ఈ వ్యవస్థలో



అమలులో వున్న ఉత్పత్తి సంబంధాలలో మార్పు రాకుండా స్త్రీ పురుషుల మధ్య వైరుధ్యం గాని, స్త్రీలపై జరుగుతున్న హింస ,అణిచివేత, అత్యాచారాలకు గాని పరిష్కారం లేదు. కనుక అణచివేతకు,దోపిడీకి గురవుతున్న ప్రజా సమూహాలన్ని కలసి కట్టుగా కదలి ఉత్పత్తి సంబంధాలలో మార్పుని, తద్వారా సమాజ మార్పుని సాధించుకోవడమే మన ముందున్న శాస్త్రీయమైన మార్గం, అదే సరి అయిన పరిష్కారం.

**అభినందనలతో విక్రమ్ బత్తుల**
**సంగారెడ్డి జిల్లా**

సత్యమేవ జయతే
శనివారం 08 మార్చి 2025

# తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో మెనూ బెష్.





**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

సత్యమేవ జయతే: మెదక్ ప్రతినిధి మార్చి 07: జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో స్టేడియం వద్ద గల తెలంగాణ బాలికల గురుకుల కళాశాలలో ప్రీ ఫైనల్ పరీక్ష రాస్తున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు, తదుపరి మెనూ అమలు తీరును పరిశీలించి బాలికలతో మమేకమై వారితో కలిసి భోజనం చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా,విద్యా బోధన,
అంశాలను ప్రశ్నలతో పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యసాధన శ్రమించాలి భయం వీడి పట్టుదలతో చదవాలి ఎస్ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్ అని జిల్లా కలెక్టర్ అన్నారు.పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు తమ ఊరికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎంఈఓ నీలకంఠం, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితులు సన్మానం,...





**సత్య మేవ జయతే. వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్**
, వికారాబాద్ మండలంలోని సిద్ధలూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు శుక్రవారం నాడు సిద్ధలూరు గ్రామంలో పాఠశాలలో విద్యార్థులు మధ్యల పూర్వ విద్యార్థులు, శ్రీనివాస్ కు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది, గత 20 సంవత్సరాలు, తర్వాత మా తోటి స్నేహితుడు చిన్న లచ్చి శ్రీనివాసు వికారాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్నికైనందుకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, పాఠశాలను ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాడు చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం గర్వకారణం ఉందన్నారు విద్యార్థులు. 20 సంవత్సరం తర్వాత తమను తాము గుర్తుంచుకొని సత్కరించుకోవడం ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు. సిద్ధలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను ఆనాటి మధుర స్మృతులను మరొకసారి జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, నరహరి నాయక్, గోపాల్ నాయక్, ఎం రవీందర్, నస్కంటి నరసింహులు, వెంకట దాస్, శ్రీశైలం, సి పరమేష్, ఎన్ కుమార్, జీ మాణిక్యం, శ్రీశైలం తదిరులు పాల్గొన్నారు,

# లేబర్ కార్డు ఉన్న భవనిర్మాణ కార్మికులకు హెల్త్ చెకప్ రక్త పరీక్షపేరిట గ్రామాలలో వైద్య బృందాన్నినిలిపివేయండి.

## - భవన నిర్మాణ రంగం సంఘం సిఐటియు డిమాండ్.

సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత కొన్ని నెలల నుంచి భవన నిర్మాణ లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వైద్య రక్తపరీక్షల పేరిట వైద్య బృందం గ్రామాల్లో తిరుగుతూ కార్మికులను అనేక రకాలుగా మసి పూసి మారడు కాయ మాటలు చెప్పి మీరు రక్త పరీక్షలు చేసుకోవాలని, ఫోన్లు చేసి ఇబ్బంది పెడుతున్నారు.రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డులో కార్మికుల



సంక్షేమానికి వినియోగించవలసిన నిధులను ఈ రకంగా రక్త పరీక్షల పేరిట ఒక్కొక్క కార్మికునికి పరీక్షలు జరిపి దాదాపు 3500 రూపాయలు ఖర్చు చూపించి,కార్మికులకు హెల్త్ చెకప్ చేసిన ము అని చెప్పి కార్మికుల నిధులను బిల్లుల రూపకంగా పే చేసుకొని పక్కదారి పట్టిస్తున్నారు.
ఆకిరికి ఈ ప్రభుత్వాలు కార్మికులకు చెందాల్సిన నిధులను రాష్ట్ర లేబర్ డిపార్ట్మెంట్ కొన్ని హెల్త్ సంస్థలతో కుమ్మక్కై ఈ రకంగా కార్మికులను మోసం చేస్తున్నారు. కార్మికులకు సంక్షేమ బెనిఫిట్ పెంచాల్సింది పోయి ఉన్న నిధులను కాజేయడానికి ఇలా అడ్డదారిలో కార్మికునికి రక్త పరీక్షలు పేరిట దోపిడీ చేస్తున్నారు. దీని పూర్తిగా రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ రంగం సంఘం సిఐటియు తీవ్రంగా తప్పుపడుతుంది. బేసరత్తుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వైద్య పరీక్షల పేరిట గ్రామాల్లో వైద్య బృందం ఇప్పటికైనా మానుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మికులను కూడగట్టుకుని కలెక్టర్ కార్యాలయం ముందు ఈ జరుగుతున్న దోపిడీని అరికట్టడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తూ పత్రికాముఖంగా భవనిర్మాణరంగం జిల్లా కార్యదర్శి, గురజాల శ్రీధర్, డిమాండ్ చేయడం జరుగుతుంది.

# తెలంగాణ సచివాలయంలో కాంట్రాక్టర్ల ధర్నా.. భట్టి విక్రమార్కకు వ్యతిరేకంగా నినాదాలు

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ఏ వర్గం కూడా సంతృప్తిగా లేదు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో.. అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మహిళలైతే రేవంత్ ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతూ.. నోటికొచ్చినట్లు దూషిస్తున్నారు. చివరకు కాంట్రాక్టర్లకు కూడా రేవంత్ ప్రభుత్వానికి ఎదురుతిరిగారు. తమకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సచివాలయంలో ధర్నాకు దిగారు కాంట్రాక్టర్లు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన సుమారు 200 మంది కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసేందుకు శుక్రవారం మధ్యాహ్నం సచివాలయానికి వచ్చారు. డిప్యూటీ సీఎంను కలిసేందుకు ఆయన సెక్యూరిటీ సిబ్బందితో పాటు సచివాలయం సెక్యూరిటీ బాధ్యతలు చూసే ఎస్పీఎఫ్ సిబ్బంది ఒప్పుకోలేదు. తమలో కొందరినైనా డిప్యూటీ సీఎంతో కలిపించండి అని వేడుకున్నా సెక్యూరిటీ సిబ్బంది పట్టించుకోలేదు.దీంతో విసుగెత్తిన కాంట్రాక్టర్లు ఆయన చాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడేళ్లుగా తమ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు



ఇచ్చేందుకు డబ్బులు ఉంటాయి కానీ తమకు ఇవ్వడానికి లేవా అని నిలదీశారు. తమ బిల్లులు క్లియర్ చేయడానికి 20 శాతం కమీషన్లు అడుగుతున్నారని.. అంత మొత్తం ఎక్కడి నుంచి తేవాలని ప్రశ్నిస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు చేశామని.. వాటికి వడ్డీలు చెల్లించడానికే సతమతమవుతున్న తమకు 20 శాతం కమీషన్లు అడగడం ఏమిటని మండిపడ్డారు. కాంట్రాక్టర్ల ఆందోళనతో డిప్యూటీ సీఎం భట్టి సెక్రటేరియట్ నుంచి వెళ్లపోయారు.

# ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ 2024- 25 విద్యా సంవత్సరంకు ఈ తక్షిల పాఠశాల విద్యార్థి

సత్యమేవజయతేబినారాయణఖేడ్ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ 2024-25 విద్యా సంవత్సరంకు సంబంధించి గురువారం తెలంగాణ రాష్ట్రం మొత్తం 3311 ప్రాజెక్టులు ఎంపిక కాగ మన సంగారెడ్డి జిల్లా నుండి 129 ప్రాజెక్టులు జిల్లా స్థాయి డిఎల్ఇపిసి కి ఎంపిక కావడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు ,వారి గైడ్ టీచర్స్ మరియు ప్రధానోపాధ్యాయులకు ,మండల విద్యాధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీమతి క్రాంతి వల్లూరు ,జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, డీసిఈబి సెక్రటరీ శ్రీ లింభాజీ, జిల్లా సైన్స్ అధికారి పి. సిద్దారెడ్డి ఎంపికైన అందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అందులో నారాయణఖేడ్ కు చెందిన ఈ తక్షిల పాఠశాల విద్యార్థి 9వ తరగతి గణేష్ ఎంపికైనందున ఆ పాఠశాల తోటి విద్యార్థులు,ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అవికా శెట్టి,కరస్పాండెంట్ శరత్ కుమార్ మరియు వారి తల్లిదండ్రులు ఆనందము వ్యక్తం చేశారు.



## సాగు నీటి సరఫరాపై వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**





**సత్యమేవ జయతే: మెదక్** సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి.శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, తో కలిసి మండల వ్యవసాయ అధికారులు మరియు వ్యాసాయ శాస్త్రవేతలతో సాగునీటి వినియోగంపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్షించారు. వరి పంటకు అందుతున్న సాగు నీటి వినియోగ పరిస్థితిని, రిజర్వాయర్ల లోని నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.
కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కలిపించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.
ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ సంబంధిత మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ఫర్నిచర్ ఓపెనింగ్ వేడుకలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు






సత్యమేవజయతేనారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ లో ఆర్ఎస్ ఫర్నిచర్ షాప్ ప్రారంభం వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు జిల్లా మాజీ ప్రణాళిక సంగం సభ్యులు నగేష్ శెట్కార్ ముందుగా నూతన యాజమాన్యం వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి,ముంతాజ్,కాంగ్రెస్ మైనార్టీ నాయకులు తాహెర్ అలీ,మైనోద్దిన్ మోహిద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ.

**జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ఎమ్. రంజిత్ రెడ్డి.**



సత్యమేవ జయతే: మెదక్ సమావేశం జిల్లా స్థాయి యువ ఉత్సవ్ ఉత్సవాల్లో ఆరు భాగాలపై దృష్టి సారించి, కార్యాచరణ అంశాల్లో భాగంగా జిల్లా విద్యా శాఖ అధికారి అధికారుల సమన్వయంతో పాఠశాలలు, కళాశాలలు సంబంధిత యువజన సంఘాల సంస్థలతో సమన్వయం చేస్తూ, సైన్స్ మేళా ప్రదర్శన వ్యక్తిగత బృందాలు వారిగా కార్యక్రమాలు జరగనున్నాయని జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ఎమ్. రంజిత్ రెడ్డి తెలిపారు. మార్చ్ నెల 11 వ తేదీ న ప్రభుత్వ డీగ్రీ కళాశాల లో జరిగే యువ ఉత్సవ్ పోస్టర్ ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి జిల్లా యువజన క్రీడాల అధికారి దామోదర్ రెడ్డి చేతులమీదుగా విడుదల చేసారు.ప్రభుత్వ పాఠశాలల్లోనీ,ప్రభుత్వ డీగ్రీ కళశాలల్లోనీ ప్రిన్సిపాల్స్, ఎన్ ఎస్ ఎస్ ఒపిలు, ఎన్ సిసి, ఏఎన్ఓల ద్వారా పాఠశాలలు, కళాశాలలు యువజన సంఘాలు సంస్థలతో సమన్వయం చేయడం ద్వారా యువ ఉత్సవ్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని నెహ్రూ యువ కెంద్ర యువజన సంక్షేమ శాఖ అధికారి ఎమ్.రంజిత్ రెడ్డి కోరారు.జిల్లా స్థాయి యువ ఉత్సవాల్లో ఆరు కార్యక్రమాలకు అర్హత 15-29 సంవత్సరాలు వయస్సు గల వారు 30 సెప్టెంబర్ 2024 నాటికి కల్గిన యువతి యువకులు వారి రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనవల్సింధిగా జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.సైన్స్ మేళా ప్రదర్శన: (వ్యక్తిగత గ్రూప్) - వివిధ రంగాలలో వినూత్న ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి.యంగ్ రైటర్స్ కాంటెస్ట్: ఇచ్చిన అంశంపై రచనల పోటీ.యంగ్ ఆర్టిస్ట్స్ కాంటెస్ట్: పెయింటింగ్ పోటీ (వివిధ శైలులు).ఫోటోగ్రఫీ పోటీ %ు% వర్క్‌షాప్: ఫోటోగ్రఫీ పద్ధతులపై వర్క్‌షాప్ తర్వాత నేపథ్య ఫోటో సమర్పణ.ఉపన్యాస పోటీ: సంబంధిత అంశాలపై ప్రసంగాలు.జిల్లా సాంస్కృతిక ఉత్సవం (గ్రూప్ ఈవెంట్‌లు): స్థానిక కళ మరియు సంస్కృతిని ప్రదర్శించడం జరుగును అని తెలిపారు.జిల్లా యువజన అధికారి అధ్యాక్షతన జరిగిన యవజన ఉత్సవాల కమిటిలో జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి, డీ.వై.ఎస్.ఓ దామోదర్ రెడ్డి , ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ , నర్సాపూర్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సురేష్, జిల్లా నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, యెన్.ఎస్.ఎస్ అధికారులు మురళి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది విధిగా పని చేయాలి. వికారాబాద్ జిల్లా వైద్యశాఖ అధికారి వెంకటరమణ..



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో బి పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి మంచి సేవలు చేయాలని చేసి మంచి పేరు తీసుకురావాలని వికారాబాద్ జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటరమణ తెలిపారు. జిల్లా వైద్య అధికారుల సంఘం క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి ఆవిష్కరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

## ఈ నెల 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి.. ప్రకటించిన టీజీపీఎస్సీ



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఫైనల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు.

## డీలిమిటేషన్ వివాదంపై పోరులో స్టాలిన్ మరో అడుగు.. ఏడు రాష్ట్రాల సీఎంలకు లేఖ



సత్యమేవ జయతే - చెన్నై

చెన్నై: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ వివాదంపై మరో అడుగు వేశారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటాన్ని తీవ్రం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. డీలిమిటేషన్ వివాదంపై జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటుకు కసరత్తు చేపట్టారు. దీని కోసం ఏడు రాష్ట్రాల సీఎంలను చెన్నైకు ఆహ్వానించారు. దక్షిణాదిలోని కర్ణాటక, కేరళ, ఆంధ్రా, తెలంగాణాతో పాటు పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. డీలిమిటేషన్ కసరత్తుకు ప్రణాళిక కోసం జేఏసీ ఏర్పాటుకు పిలుపునిచ్చారు. కాగా, జేఏసీపై ఏకీకృత వ్యూహాన్ని సమన్వయం చేసేందుకు ఏడు రాష్ట్రాలకు చెందిన పార్టీల నుంచి సీనియర్ ప్రతినిధులను ఆయా రాష్ట్రాలు నామినేట్ చేయాలని సీఎం స్టాలిన్ కోరారు. అలాగే డీలిమిటేషన్‌పై సమిష్టిగా చర్చించడానికి మార్చి 22న చెన్నైలో ప్రారంభ సమావేశం ఏర్పాటుకు ప్రతిపాదించారు. 'నాయకత్వం, సహకారాన్ని ప్రస్తుత పరిస్థితి కోరుతోంది. రాజకీయ విభేదాలకు అతీతంగా సమిష్టి మంచి కోసం మనం నిలబడాలి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

మరోవైపు జనాభా నియంత్రణ చర్యలను విజయవంతంగా అమలు చేసి, మంచి పాలన కొనసాగించిన రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో అన్యాయంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని సీఎం స్టాలిన్ ఆరోపించారు. జనాభా ప్రతిపాదికన లోక్‌సభ స్థానాల పునర్విభజన జరిగితే తమిళనాడు ఎనిమిది సీట్లు కోల్పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## కిలాడి లేడీ

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో కానిస్టేబుల్ నిల్చొని ఉన్నాడు. ఒక మహిళ తన మొబైల్ పోయిందని.. కుటుంబసభ్యులతో మాట్లాడాలంటూ అతడి ఫోన్ తీసుకొని తన మొబైల్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చిందిఇంట్లో వాళ్లు స్పందించలేదని చెప్పి మాయమైంది. అదే రోజు రాత్రి కానిస్టేబుల్‌కు హాయ్ అని మెసేజ్‌తో వలపు వల విసిరింది. మూడ్రోజుల తరువాత ఫోన్ చేసి హైదరాబాద్ వస్తున్నానని చెప్పింది. అతడిని కలిసి సరదాగా మాట్లాడి తనకు అత్యవసరంగా డబ్బు కావాలని అడిగింది. ఇవ్వకపోవడంతో సమీపంలోని ఠాణాకెళ్లి కానిస్టేబుల్ వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది.. ఊహించని ఘటనతో షాక్‌కు గురైన బాధితుడు రూ.40వేలు ఇచ్చి బతుకుజీవుడా అనుకుంటూ బయటపడ్డాడు. కొద్దిరోజుల తరువాత అదే ప్రాంతంలో హోంగార్డును అదే మహిళ పలకరించింది. కొంతసమయం మాట్లాడి ఫోన్ నంబరు తీసుకొని వెళ్లిపోయింది. మర్నాడు ఫోన్ చేసి కలుస్తానంటూ చెప్పి తనదైన శైలిలో బెదిరించింది. అతడు దారికి రాకపోవటంతో అదే ఠాణాలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. ఈమెను గుర్తించిన పోలీసులు మందలించటంతో ఉన్నతాధికారుల వద్దకెళ్తానంటూ క్షణంలో మాయమైంది. కానిస్టేబుళ్లు, హోంగార్డులను లక్ష్యంగా చేసుకొని ఈమె వలపు వల విసిరి మోసగిస్తోంది. కిలేడీ గురించి పోలీసులు ఆరా తీయగా విస్మయం కలిగించే విషయాలు వెలుగులోకి వచ్చాయి.వరంగల్‌కు చెందిన ఈ మహిళ(25) డిగ్రీ చదివింది. జల్సాలకు అలవాటుపడి డబ్బు సంపాదనకు అడ్డదారి తొక్కినట్టు చెబుతున్నారు. కానిస్టేబుల్, హోంగార్డులతో మాటలు కలిపి మాయ చేస్తుంది. పర్సు, చేతిసంచి దొంగలు కొట్టేశారని సాయం కోరుతుంది. ఒకట్రెండు రోజులు తలదాచుకునేందుకు నీడ కావాలంటూ లాడ్జి వద్దకు తీసుకెళ్తుంది. వారితో సిఫార్సు చేయించుకొని గదిలోకి వెళ్లి కొంత సమయానికి బయటకు వచ్చి తనతో అసభ్యకరంగా ప్రవర్తించారంటూ గొడవ చేస్తుంది. ఫిర్యాదు చేస్తానని బెదిరించి అందినంత వసూలు చేస్తుంది.ఇటీవల ఒక హోంగార్డు నంబర్ తీసుకొని చాటింగ్ చేసి, తర్వాత అతడి వద్దకెళ్లి చర్లపల్లి తీసుకెళ్లమని కోరింది. తాను పనిలో ఉన్నానంటూ చెప్పటంతో రైల్వేపోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లింది. ఆ ప్రాంతం తమ పరిధిలోకి రాదని చెప్పగానే పోలీసు అధికారులకు చెబుతానంటూ కేకలు వేసుకుంటూ మాయమైనట్టు తెలిసింది.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు











సత్యమేవజయతేబినాగల్ గిద్దనాగల్ గిద్ద మండలంలోని ముక్తాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు జరిగిన వార్షికోత్సవ వేడుకలు కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుకలలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు,నృత్య ప్రదర్శనలు,ఉపాన్యాసాలు చూపరులను ఎంతో ఆకట్టు కోవడం జరిగింది. ముక్తాపూర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయుడు శేరికర్ రమేష్ మరియు తోటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినారు. ఈ వేడుకలలో స్థానిక ఎంఈఓ మన్మథ కిషోర్,మనూర్ ఎంఈఓ రాజశేఖర్,పిఆర్టియు నాయకులు మధుసూదన్ రెడ్డి,మహేష్ కుమార్, నాగనాథ్, రాజు, జీవన్ రాథోడ్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్, బాబ్ శెట్టి, రవీందర్, విజయేందర్ రెడ్డి,విఠల్ రెడ్డి, పాండురంగా రెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు అంజిరెడ్డి, లింగమేశ్వర్,సంగమేశ్వర్,రమేష్,సర్దార్, ఉమేష్ పాటిల్,గ్రామ పెద్దలు మాణిక్ రావు పాటిల్ ఇతర పెద్దలు,గ్రామ యువత, గ్రామస్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముర్మూరు 'మట్టికి నడక..' భారీగా తోడారని ఇరిగేషన్ శాఖ సీజ్..

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఏరియాలో మట్టి వెలికితీతకు అనుమతులు తీసుకొని కేజీఎఫ్ తరహాలో పెద్ద ఎత్తున మట్టిని తోడి కోట్ల రూపాయల విలువ చేసే మట్టిని అంతర్గాం మడలం ముర్మూరు వద్ద నిలువ చేశారు. గత 2024 జూన్‌లో పెద్దపల్లి మండలం రాఘవాపూర్ శివారులోని రెండు ఇటీక బట్టీల పేరిట భారీగా తవ్వకాలు చేపట్టారు. ఆ రోజుల్లో భారీగా తవ్వకాలు చేపట్టారనే ఆరోపణలు రావడంతో ఇరిగేషన్ అధికారులు తోడిన మట్టిపై రీసర్వే చేసి గుట్టలు గుట్టలుగా ఉన్న మట్టి నిల్వల సర్వేను చేపట్టారు. అక్రమాలు జరిగినట్లుగా గుర్తించి ఆ మట్టిని సీజ్ చేశారు. అనుమతి తీసుకున్న మట్టికంటే భారీగా అక్రమంగా తవ్వకాలను చేపట్టారని నిర్ధారించి ట్రాన్స్□పోర్ట్ అనుమతులను నిలిపివేయడంతో గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు మట్టి తరళింపుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆ మట్టికి ఇప్పుడు నడకలు వచ్చాయి. నిర్ధేశిత మట్టికంటే అధనంగా ఒక్కో ఫర్మ్ దాదాపుగా 10వేలకు పైగా మెట్రిక్ టన్నుల మట్టిని తీసినట్లు నిర్ధారించి జరిమానా విధించాల్సిందిగా ఇరిగేషన్ అధికారులు సర్వేలు జరిపి జిల్లా మైనింగ్ శాఖకు సర్వే రిపోర్టును అందజేసింది. దీంతో మైనింగ్ అధికారులు మట్టితీతకు అనుమతులు తీసుకున్న రెండు బట్టీల వారికి షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ఆ నోటీసులకు సదరు ఇటుక బట్టీల యజమానులు స్పందించలేదు. దీంతో వారికి డిమాండ్ నోటీసులను కూడా ఇచ్చారు.

అప్పుడు నార్మల్‌గా వేసిన జరిమానాను కట్టించుకొని మట్టి రవాణాకు అనుమతులు ఇవ్వాలని వారు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. దీంతో స్పంధించిన జిల్లా కలెక్టర్ పరిశీలించాలని జిల్లా మైనింగ్ అధికారికి లేఖలు పంపడంతో చకచకా ఫైళ్లు కదిలాయి. ఒక్కో ఇటుక బట్టీకి సాధారణ జరిమానా 2లక్షలకు అధనంగా ఐదు రెట్లు అనగా మరో 10లక్షలు చెల్లించి మట్టి తరళించుకోవాల్సి ఉండగా.. వారు రివిజన్‌కు అప్లై చేశారు. ఇక్కడ ఏం జరిగిందో ఏమో కానీ కేవలం రూ. 2లక్షల జరిమానాకే కేవలం రూ. 100ల నోటరీ అఫిడవిట్ సమర్పించడంతో అనుమతులు ఇచ్చారు. ప్రభుత్వ పెనాల్టీని తేల్చకుండానే మట్టి రవాణాకు అనుమతులు ఇవ్వడం పట్ల మైనింగ్ శాఖ అధికారుల పనితీరుపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అనుమతులు గోరంత.. తోడింది కొండంత..**

అంతర్గాం మండలం ముర్మూరు మట్టికి అనుమతులు గోరంత అయితే తవ్వింది కొండంతని ఇరిగేషన్ అధికారులు తేల్చారు. అనుమతులు తీసుకున్న పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఆర్ బ్రిక్స్□కు చెందిన ఆడెపు శ్రీనివాస్ తొలుత 3,000ల మెట్రిక్ టన్నులకు అనుమతి పొందారు. 2024 మే 22నుంచి జూన్ 5వరకు మట్టి తీతకు అనుమతి ఇచ్చారు. అయితే మే 25న తేదీన చెరువును ఇరిగేషన్ డీఈ తనిఖీ చేయగా అప్పటికే 3వేల మెట్రిక్ టన్నులు తవ్వినట్లుగా గుర్తించి మట్టి తీతను నిలిపివేయాలని ఆదేశించారు. దీంతో మరో 12, 500ల మెట్రిక్ టన్నుల కోసం మొత్తంగా రూ. 5లక్షల 35వేల వరకు ప్రభుత్వానికి చెల్లించారు. అదే విధంగా ఏఎస్‌ఆర్ బ్రిక్స్□కు సైతం 14500ల మెట్రిక్ టన్నుల మట్టి తరళించేందుకోసం రూ. 5లక్షల 30వేల వరకు ప్రభుత్వానికి చెల్లించి అనుమతి తీసుకున్నారు. అక్కడ పెద్ద పెద్ద వాహణాలతో 20వరకు ఎక్స్□ కవేటర్లు, 100వరకు టిప్పర్లను పెట్టి పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలను చేపట్టారు.

**ముర్మూరు వద్ద 80వేల మెట్రిక్ టన్నుల మట్టి నిలువ..**

ముర్మూరులో తోడిన మట్టిని సమీపంలోని సర్వే నెంబర్ 234లో లోతైన ప్రదేశంలో రోడ్డు ప్రక్కన డంప్ చేశారు. అక్కడ స్టాక్ పాయింట్‌కు ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వడంతో అక్కడ మట్టి స్టాక్ పాయింట్‌ను పెట్టుకున్నారు. ఇక్కడ తవ్వింది తవ్వినట్లుగా మట్టిపోయకుండా పెద్ద ఎత్తున ట్రాక్టర్లు పెట్టి మట్టి కుప్పపై తింపుతూ నేల మట్టంగా చదును చేస్తూ తొక్కించారు. ఇలా చేయడం వల్ల తీసిన మట్టి కొలతలో తీవ్రమైన వ్యత్యాసం వచ్చే అవకాశం ఉంది. అయినప్పటికీ ఇరిగేషన్ అధికారులు సర్వే చేపట్టారు. వారు చేపట్టిన సర్వే ప్రకారం ఏఎస్‌ఆర్ బ్రిక్ ఇండస్ట్రీ 39, 500ల మెట్రిక్ టన్నులుగా, ఎస్‌హెచ్‌ఆర్ బ్రిక్ ఇండస్ట్రీ 39,500ల మెట్రిక్ టన్నులు నిలువ చేసినట్లు నిర్ధారించారు. అయితే ఈ సర్వేపై సైతం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఇక్కడ దాదాపుగా లక్ష యాభై వేల టన్నులకు మట్టి నిల్వలు



ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అత్యధికంగా మట్టి నిల్వలు ఉన్నా.. కేవలం 80వేల టన్నుల మట్టి నిల్వలు మాత్రమే ఉన్నట్లుగా చూపించి ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్నట్లు తెలుస్తోంది.

**డిమాండ్ నోటీస్ ఇస్తేగానీ స్పందించని అనుమతి దారులు..**

అనుమతికి మించి మట్టిని తోడటంతో ఇరిగేషన్ అధికారులు మట్టి తీతను నిలిపివేయించారు. ఆ సమయంలో సైతం రాజకీయ ఒత్తిడులు జరిగినట్లుగా వినిపించాయి. ఆ తర్వాత మట్టి తీత ఎట్టకేలకు నిలిపి వేసినప్పటికీ ఇరిగేషన్ అధికారులు మాత్రం కొంత కఠినంగా వ్యవహరించడం వల్లే కాస్త ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుండగా.. ఆ ఆదాయానికి సైతం గండి కొట్టే విధంగా మైనింగ్ అధికారులు చకచకా అనుమతులు ఇవ్వడం అనుమానాలకు తావిస్తున్నది. అనుమతికి మించి మట్టిని తీశారని, ఇరిగేషన్ అధికారులు చేసిన సర్వే ఆధారంగా ఒక్కో బ్రిక్ ఇండస్ట్రీకి రూ. 2లక్షల సాధారణ జరిమానాతో పాటుగా ఐదు రెట్ల ఫైన్ వేయాలని (దాదాపుగా ఒక్కొక్కరికి అధనంగా రూ. 10లక్షలు)నిర్ణయించారు. దీనిపై బ్రిక్ ఇండస్ట్రీస్ రివిజన్‌కు వెళ్లారు. అయితే రివిజన్ నుంచి రిపోర్ట్□ రాకముందే మట్టి రవాణాకు అనుమతులు ఇవ్వడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులపై రాజకీయ బత్తిళ్లతో పాటుగా పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మట్టి, ఇసుక, ఇతర మైనింగ్‌ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆదేశాలు ఇస్తున్నా.. పెద్దపల్లి జిల్లాలో మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలు భేఖాతర్ అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టిని పూర్తిగా తరళించుకువెళ్లిన తర్వాత పరిమితికి మించి తోడిన మట్టికి వేసే అధనంగా ఐదు రెట్ల జరిమానాలు ఎలా వసూలవుతుందని, ఈ విషయంలో అధికారులు ఇంత ఉదాసీనంగా వ్యవహరించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో ఇప్పటికైనా రాష్ట్ర మైనింగ్ అధికారులు చొరవ చూపి మైనింగ్ శాఖకు వచ్చే అధనపు జరిమానాలను ముక్కు పిండివసూళ్లు చేసిన తర్వాతే మట్టి రవాణాకు అనుమతులు ఇవ్వాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**రాఘవాపూర్‌కే అనుమతులు..**

ముర్మూరులో నిలువ చేసిన మట్టిని రవాణా చేసేందుకు మైనింగ్ శాఖ రాఘవాపూర్‌లోని వారి ఇటుక బట్టిలకు అనుమతి ఇచ్చింది. ఏఎస్‌ఆర్ బ్రిక్ ఇండస్ట్రీస్ తరపున ప్రొప్రైటర్ ఏ. సౌందర్యకు 39,500ల మెట్రిక్ టన్నుల మట్టి రవాణాకు గత ఫిబ్రవరి 22నుంచి మార్చి 23వరకు నిర్ణీత నెంబర్లుగల 23లారీలకు ముర్మూర్ నుంచి పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో ఉన్న వారి ఏఎస్‌ఆర్ బ్రిక్స్□కు తరళించేందుకు అనుమతులిచ్చారు. అదే విధంగా రాఘవాపూర్‌లోని ఎస్‌హెచ్‌ఆర్ బ్రిక్స్□ ప్రతినిధి ఆడెపు శ్రీనివాస్కు ముర్మూరు నుంచి 40, 780మెట్రిక్ టన్నుల మట్టిని ఫిబ్రవరి 22నుంచి మార్చి 23వరకు నిర్ణీత 22లారీలకు అనుమతులు ఇచ్చింది. ఈ మట్టి తరళింపు ముర్మూరు నుంచి రాఘవాపూర్‌లో గల వారి బ్రిక్ ఇండస్ట్రీస్కు మాత్రమే అని ఉత్తర్వుల్లో ఉంది. ఈ మట్టిని ఉదయం 6గం.ల నుంచి సాయంత్రం 5గం.ల వరకు తీసుకువెళ్లేందుకు అనుమతి ఇచ్చారు. మట్టిని తరళిస్తున్న సమయంలో లారీలపై టార్పాలిన్‌ను కప్పాలని నిబంధనలను విధించింది. నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే తీవ్రంగా పరిగణించి జారీ చేసిన అనుమతులను రద్దు చేస్తామని ఆదేశాలిచ్చింది.

**నిబంధనలకు విరుద్దంగా మట్టి రవాణా..**

ముర్మూరు నుంచి అనుమతులు పొందిన మట్టిని పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని ఏఎస్‌ఆర్, ఎస్‌హెచ్‌ఆర్ బ్రిక్ ఇండస్ట్రీస్‌కు మాత్రమే తరలించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్దంగా ముర్మూరు నుంచి సుల్తానాబాద్, కరీంనగర్‌లకు తరలిస్తున్నారు. జిల్లా మైనింగ్ అధికారులు ఇచ్చిన అనుమతుల్లో ప్రత్యేకంగా ముర్మూరు నుంచి రాఘవాపూర్‌లోని సదరు బ్రిక్ ఇండస్ట్రీస్‌కు అని పేర్కొన్నప్పటికీ బయటికి విక్రయిస్తున్నారు. అదే విధంగా టార్పాలిన్లు లేకుండానే మట్టి రవాణా సాగుతున్నది. నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే అనుమతులను రద్దు చేస్తామని ఆదేశాలు ఉన్నా వాటిని అనుమతులు పొందిన వారు పట్టించుకోవడం లేదు. పరిశీలించాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.ముర్మూరు నుంచి అనుమతులు పొందిన మట్టికి సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడికైనా తరళించుకోవచ్చు. అనుమతులు ఆ విధంగా ఇచ్చాం. ఆ మట్టిని వారు ఎవరికైనా అమ్ముకోవచ్చు. మట్టి తీత సమయంలో అధనంగా తీశారని ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి చెప్పడంతో ఏఎస్‌ఆర్, ఎస్‌హెచ్‌ఆర్ బ్రిక్స్□కు షోకాజ్ నోటీసులు ఇచ్చాం. కానీ వాళ్లు స్పందించలేదు. 15రోజుల్లో స్పందించాల్సి ఉండే కానీ వాళ్లు స్పందించలేదు. ఆ తర్వాత డిమాండ్ నోటీసులు ఇచ్చాం. మట్టి తరళింపు కోసం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసుకున్నారు. నార్మల్ జరిమానా రూ. 2లక్షల చొప్పున చెల్లించి అప్పుడు వాళ్లు రివిజన్‌కు వెళ్లారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మట్టి తరళింపుకు అనుతులు ఇచ్చాం. రివిజన్ నుంచి ఆదేశాలు ఎలా వస్తే అలా ఫాలో అవుతామని అఫిడవిట్ ఇచ్చారు. పెనాల్టీ విషయంలో అఫిడవిట్ ప్రకారం నడుచుకోకపోతే చర్యలు తీసుకుంటాం.

## ఆర్టీసీ బస్సులో ఫ్రీ..ఫ్రీ అంటూనే కండీషన్ అప్లై అనడం దారుణం : వైఎస్ షర్మిల

సత్యమేవ జయతే - అమరావతి
అమరావతి : ఏరు దాటేంత వరకు ఓడ మల్లన్నా.. దాటాక బోడి మల్లన్నలా ఉంది కూటమి ప్రభుత్వ తీరని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ..ఫ్రీ అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టి, ఓట్లు వేయించుకొని, ఇప్పుడు కండీషన్ అప్లై అనడం దారుణమని శుక్రవారం ట్విటర్ వేదిక ద్వారా పేర్కొన్నారు. జిల్లా స్థాయి వరకే పథకాన్ని పరిమితం చేస్తామని చెప్పడం మహిళలను మోసం చేయడమేనని ఆరోపించారు. ఈ పథకాన్ని అమలు చేయాలన్న చిత్తశుద్ధి లేక సాకులు చెబుతుందని దుయ్యబట్టారు. ఉచిత బస్సు విధానంపై ఆదిలోనే యూటర్న్ తీసుకోవడం అంటే ఇదేనని వెల్లడించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 9 నెలలు దాటినా ఉచిత ప్రయాణం కల్పించకుండా మహిళలను మోసం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు .
కమిటీల పేరుతో కాలయాపన , రాష్ట్రాల పర్యటన పేరుతో విహార యాత్రలు చేశారని విమర్శించారు. పథకం అమలుకు ముందే ఇన్ని నిబంధనలు పెట్టే ఈ ప్రభుత్వం.. రేపు అమల్లోకి తెచ్చే సరికి నియోజక వర్గం, మండల స్థాయి వరకే ఫ్రీ అంటారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రమంతా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుందని వివరించారు.
పల్లెవెలుగు , ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఎక్కడినుంచి ఎక్కడికైనా అంతా ఉచితమే చేయాలన, ఆధార్ కార్డు చూపిస్తే చాలు ఎంతదూరమైనా జీరో టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంచి పథకాన్ని, అతి తక్కువ ఖర్చుతో మహిళలకు మేలు జరిగే హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వానికి ఇంకా మనసు రావడం లేదని పేర్కొన్నారు.



నెలకు రూ. 350 కోట్లు మహిళల కోసం ఆర్టీసీకి ఇవ్వడానికి ధైర్యం చాలడం లేదని, మహిళలకు భద్రత కల్పించే విషయంలో కూడా లాభనష్టాలు చూడాలా ? ఇదేనా కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న మహిళా సాధికారిత ? అంటూ ప్రశ్నించారు. తక్షణం మహిళలకు రాష్ట్రమంతా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

# రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి బాధ్యత లేదు..బాధ లేదు..

### జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాస్ హనుమంత నాయుడు

### కేటి దొడ్డి మండల నాయకులు గాజుల కృష్ణ రెడ్డి నక్క రవి

సత్యమేవ జయతి // జోగులాంబ గద్వాల నీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులుబాసు హనుమంతు నాయుడు గారునెట్టెంపాడు లిఫ్ట్ కింద 104 ప్యాకేజీలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు గారు ఆవేదన వ్యక్తం చేశారు... శుక్రవారం కేటీ దొడ్డిమండలం కొండాపురం,గువ్వలదిన్నె,వెంకటాపురం,ఈర్ల బండ,గంగాన్ పల్లి,ఇర్కి చేదులి గ్రామంలకు ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండిపోతున్న పంట పొలాలను %ఆ.జు%. రామ్ కిషోర్ తో,మరియు చివరి ఆయకట్టు రైతులుతో కలిసి బాసు హనుమంతు నాయుడు పరిశీలించారు.అనంతరం, చారవాణి ద్వారా ఎస్సీ రహీముద్దీన్ తో మాట్లాడి,వెంటనే 104 ప్యాకేజ్ కింద చివరి ఆయకట్టు వరకు నీళ్లు విడుదల చేయాలని కోరారు..ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూనెట్టెంపాడు లిఫ్ట్ లోని 104 ప్యాకేజీ కింద సాగునీరు అందక ఇప్పటికే వందల ఎకరాలు ఎండిపోతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు..?104 కాలువ ప్యాకేజీ చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదన్నారు.. రైతులు వినతి పత్రం ఇచ్చిన ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు.. సాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు...చివరి దశకు పంటలు చేరుకున్న నీళ్లు వదిలేందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు... రెండు రోజుల్లో కాలువలకు నీరు వదలకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు...ఇప్పటికే 450 మంది రైతులను సీఎం రేవంత్‌రెడ్డి పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయని, నిధులేమో ఢిల్లీకి పోతున్నాయని, నియామకాలు గాల్లో కలిసిపోతున్నాయని విమర్శించారు.కాగా,పరిపాలన చేతగాక.. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సీఎం రేవంత్ రెడ్డిలో అసహనం పెరిగిపోతోందని,అందుకే ఆయన నోటికొచ్చినట్లు కేసీఆర్‌ను,బీఆర్ఎసను విమర్శిస్తున్నారని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో చివరి ఆయకట్టు రైతులతో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నక్క రవి, ఉద్యమ నాయకులు మోనేష్,నూర్ పాషా,మల్దకల్ మండల పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,బీచుపల్లి,ఎస్.రాము నాయుడు,గంజిపేట రాజు,బాసు గోపాల్,కొళాయి భాస్కర్,తిరుమలేష్,కిష్టప్ప,ముని మౌర్య,నక్క రవి,సావేలు,ఆంజనేయులు,శ్రీను,జగదీష్,అంజి,రాజా రెడ్డి,నరేష్,చిన్న, ప్రహ్లాద్,శ్రీనివాసులు,సుధాకర్,కృష్ణ గౌడ్,%ఆ=%.నాయుడు,నల్లగట్ల రాముడు,పార్టీ నాయకులు,కార్యకర్తలు యూత్ సభ్యులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు...

# సంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా దినోత్సవ వేడుకలు

సత్యమేవ జయతే- సంగారెడ్డిజాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర అధ్యక్షతన, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమము ను జిల్లా కోర్టు సంగారెడ్డి నందు నిర్వహించారు

ఈ సదస్సు నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీ చంద్ర మట్లాడుతు అన్ని రంగాలలో మహిళల పాత్ర గొప్పది.
జిల్లా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మహిళా దినోత్సవంనేడు అన్ని రంగాలలో మహిళలు పురుషులతో సమానంగా గౌరవం పొందుతున్నారు. సమాజంలో లైంగిక దాడులు, హత్యాచారాలు, లైంగిక దోపిడీ, వరకట్నం వంటి సమస్యలను వెంటాడుతుంటాయి . వీటిని పరిష్కరించేందుకు మహిళలకు రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. మహిళలు సోషల్ మీడియాకు తగినంత దూరంగా ఉండాలి. కొత్త పరిచయాలతో అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. బాల్య వివాహల నిర్మూలపై అవగాహన కల్పిస్తున్నాము. మహిళలకు ఎటువంటి న్యాయం కావాలన్నా కోర్టులో ఉచితంగా న్యాయం పొందవచ్చును మహిళలు ధైర్యంతో ముందుకు వెళ్లాలి. మహిళలకు అన్ని రంగాలు అద్భుత అవకాశాలు కల్పిస్తున్నాయి.వీటిని సద్వినియోగం చేసుకోవాలి.




ఈ కార్యక్రమము జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. భవానీ చంద్ర , మొదటి అదనపు %డ% సెషన్స్ జడ్జి కె. జయంతి , మూడవ అదనపు %డ% సెషన్స్ జడ్జి శ్రీమతి జి. సునీత రవీంద్ర రెడ్డి గారు, రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి డా.పి.పి.కృష్ణార్జున్ సెక్రటరీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ .బి.రమేష్ మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ పక్షి నెమలిని ఫారెస్ట్ అధికారులకు అప్పగించిన పోలీసు అధికారులు




సత్యమేవ జయతే -గజ్వేల్జాతీయ పక్షి నెమలి గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో పడి ఉన్న విషయము తెలుసుకున్న గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యం రాజు వెంటనే ఇంటిగ్రేటెడ్ ఆఫీసుకు వచ్చి ఫారెస్ట్ అధికారులను జాతీయ పక్షి నెమలిని అప్పగించడం జరిగింది.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం



సత్యమేవ జయతే/ హైదరాబాద్‌బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో.. ఏప్రిల్ 27 నాడు జరిపే బహిరంగ సభకు సంబంధించిన సన్నాహక సమావేశం బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఎర్రవెల్లి నివాసంలో జరగగా ఈ సమావేశానికి హాజరైనా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ మరియు ఉమ్మడి వరంగల్ టబీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల నేపథ్యంలో.. ఏప్రిల్ 27 నాడు జరిపే బహిరంగ సభకు సంబంధించిన సన్నాహక సమావేశం లిబీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఎర్రవెల్లి నివాసంలో జరగగా ఈ సమావేశానికి హాజరైనా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ మరియు ఉమ్మడి వరంగల్ బీఆర్ఎస్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## రేపు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు.. పలు చోట్ల దారి మళ్లింపు




సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగరంలో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్స్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ వైపు ఉన్న దారుల్లో ఆంక్షలు విధిస్తున్నామని, మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు.
ట్రాఫిక్ ఆంక్షలు ఇలా..
టివోలి క్రాస్ రోడ్స్ నుంచి ప్లాజా క్రాస్ రోడ్స్ వరకు రోడ్డు మూసివేయనున్నారు. ఇక పంజాగుట్ట %-% గ్రీన్‌ల్యాండ్స్ %-% బేగంపేట %-% సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ మార్గంలో వెళ్లాలనుకునే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలన్నారు.
ఆలుగడ్డ బావి, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను సంగీత్ క్రాస్ రోడ్ వైపు, క్లాక్ టవర్, ప్యాట్నీ, పారడైజ్ మీదుగా మళ్లిస్తామని తెలిపారు. తుకారాంగేట్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను సెయింట్ జాన్స్ రోటరీ వైపు.. సంగీత్, క్లాక్ టవర్, ప్యాట్నీ, పారడైజ్ మీదుగా మళ్లిస్తామన్నారు.
సంగీత్ క్రాస్ రోడ్స్ నుంచి బేగంపేట్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను వైఎంసీఏ నుంచి క్లాక్ టవర్ వైపు ప్యాట్నీ, పారడైజ్, సిటిఓ, రసూల్‌పుర నుంచి బేగంపేట వైపునకు మళ్లించనున్నారు.
బేగంపేట నుంచి సంగీత్ క్రాస్ రోడ్స్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను బలంమ్‌రాయి, బ్రూక్‌బాండ్, టివోలి, స్వీకార్ ఉప్‌కార్, వైఎంసిఏ, సెయింట్ జాన్స్‌రోటరీ నుంచి సంగీత్‌వైపు మళ్లిస్తారు. బోయిన్‌పల్లి, తాడ్‌బండ్ నుంచి టివోలి వైపునకు బ్రూక్ బాండ్ మీదుగా సిటిఓ, రాణిగంజ్, టాంక్‌బండ్ మీదుగా మళ్లిస్తారు.కారా□నా, జేబీఎస్ నుంచి ఎస్‌బిహెచ్ ప్యాట్నీ వైపు వెళ్లే వాహనాలను స్వీకార్ ఉప్‌కార్ వద్ద వైఎంసిఏ, క్లాక్‌టవర్, ప్యాట్నీ మీదుగా టివోలి వైపు మళ్లిస్తారు. ప్యాట్నీ నుంచి వచ్చే వాహనాలను స్వీకార్‌ఉప్‌కార్, ఎస్‌బిహెచ్ వైపుకు రానివ్వకుండా, క్లాక్‌టవర్, వైఎంసిఏ, సిటిఓ వైపు మళ్లిస్తారని తెలిపారు.

## బైక్‌పై వెళ్తున్న వ్యక్తి జేబు నుంచి.. రూ.50 వేలు చోరీ చేసిన దొంగ, వీడియో వైరల్



సత్యమేవ జయతే - భోపాల్ భోపాల్: ఒక వ్యక్తి బ్యాంకులో డబ్బులు డ్రా చేశాడు. తన కుమారుడితో కలిసి బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. వారిని అనుసరించిన దొంగ, ఆ వ్యక్తి జేబులో ఉన్న రూ.50 వేలు చోరీ చేశాడు. తన అనుచరుడితో కలిసి మరో బైక్‌పై పారిపోయాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం గౌరవ్ నామ్‌దేవ్ అనే వ్యక్తి తన తండ్రితో కలిసి బ్యాంక్‌కు వెళ్లాడు. రూ.50,000 డ్రా చేశాడు. తండ్రితో కలిసి బైక్‌పై ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. కాగా, గౌరవ్ డ్రైవ్ చేస్తున్న బైక్ ఒక రోడ్డు మలుపు వద్ద నెమ్మదిగా వెళ్లింది. అక్కడ మాటు వేసిన ఒక వ్యక్తి కదులుతున్న ఆ బైక్ వెంటపడ్డాడు. వెనుక కూర్చొన్న గౌరవ్ తండ్రి జేబులో ఉన్న రూ.50,000 చోరీ చేశాడు. మరో బైక్‌పై ఉన్న తన అనుచరుడితో కలిసి అక్కడి నుంచి పారిపోయాడు.
మరోవైపు గౌరవ్, అతడి తండ్రి ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేయడాన్ని గమనించిన నిందితులు వీరిని అనుసరించి చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, సీసీటీవీలో రికార్డైన ఈ చోరీకి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

### ఎల్లమ్మ తోటలో నాగ ప్రతిష్ట



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ మున్సిపల్ పరిది లో నీ ఎల్లమ్మ తోటలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగ ప్రతిష్ట మహోత్సవం పండుగను ఘనంగా జరిగింది మొదటి రోజు ఉదయం గో పూజ ధ్వజ రోహణం తో ప్రారంభం మ%శీ%టాప ప్రవేశం దీపా రాధన పుణ్య హ వా చనం గౌరీ పూజ ప్రతిష్ట యోగిత తదితర కార్య క్రమలు నిర్వహించారు



### అజ్మీర్ దర్గాను సందర్శించిన సంగారెడ్డి జిల్లా నాయకులు

సత్యమేవజయతేబినారాయణఖేడ్‌రాజస్థాన్ లోని ప్రఖ్యాత అజ్మీర్ దర్గాను సందర్శించి మొక్కలు చెల్లించుకున్న సంగారెడ్డి జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మరియు నారాయణఖేడ్ సిడిసి చైర్మన్ షాదుల్ సాబ్ కుమారుడు ఆరిఫ్ కాంగ్రెస్ నాయకులు. ఆ తర్వాత వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రము సుభీక్షంగా ఉండాలని కోరడం జరిగిందన్నారు.

సత్యమేవ జయతే

శనివారం 08 మార్చి 2025

## ఘోర రోడ్డు ప్రమాదం.. తీగల కృష్ణారెడ్డి మనవడు, కుమారుడు మృతి




సత్యమేవ జయతే-హైదరాబాద్ - ముసారాంబాగ్ కార్పొరేటర్ తీగల సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి(19) రోడ్డు ప్రమాదంలో మృతి హైదరాబాద్ శివారులోని గొల్లపల్లి కలాన్ వద్ద ఓఆర్ఆర్ పై లారీని వెనక నుండి ఢీకొట్టిన కారు
ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కనిష్క్ ..ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి



**PROCEEDINGS OF THE ADDITIONAL DIRECTOR, MODEL SCHOOLS, TELANGANA, HYDERABAD**

**Rc.No. 2437/A4/AT/TGMS /2024.** **Date:7.03.2025.**

| | | |
|---|---|---|
| Sub:- | TSMS-Admission Test 2025 for Admission into class VI and for vacant seats for classes VII to X for the Academic year 2025-26-Extension for Last Date for payment of Fee and submission of online applications up to 20/03/2025-Orders-Issued-Reg. | |
| Ref:- | 1. | Notification Dt:23.12.2024 for Model Schools Admission Test -2025 issued by this office. |
| | 2. | Press Note, Dt:23.12.2024. |
| | 3. | This office Proc's even No, Dt:31.12.2024. |
| | 4. | Press Note, Dt: 27.02.2025. |
| | 5. | This office Proc's even No, Dt:24.02.2025. |
| | 6. | Press Note, Dt: 10.03.2025. |

*****

In continuation to the reference 5th read above, the Director of School Education & Ex-Officio, Project Director, Model Schools, Telangana, Hyderabad has decided to extend last date for payment and submission of online applications 10.03.2025 which is now extended up to **20/03/2025 (Thursday).**

**In view of the above, this office has decided to extend the date for payment of fee and submission applications through online up to 20/03/2025(Thursday) and exam date is postponed on 20.04.2025 (Sunday).**

**Therefore, in order to fill all the seats in Telangana model schools all the principals of model schools and most particularly the schools where merge number of applications were received are hereby instructed to put concurrent team efforts in mobilizing more number of students to apply for the model schools Admission Test – 2025 at the earliest in consultation/cooperation with all the staff members of their school by conducting school to school campaigning with the support of local authorities and also by giving wide publicity in local newspapers, local news channels, social media, local groups, local institutions.**

The reference should be treated as **"most important"**.

**ADDITIONAL DIRECTOR**
**MODEL SCHOOLS, TG, HYD.**

To,
All the Principals of Model Schools in the state.
Copy to all the District Educational Officers in the state for follow up action.
Copy to the Regional Joint Directors of Hyderabad and Warangal for information.

తెలంగాణ మోడల్ స్కూల్ అడ్మిషన్స్ చివరి తేదీ 20/03/2025వరకు పొడిగించారు.
మరియు పరీక్ష తేదీని 20/04/2025కు పోస్ట్ పోన్ చేశారు.
సత్యమేవ జయతే -తెలంగాణ

## బిల్లులు రాలేదని పంచాయితీ ట్రాక్టర్‌ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్




సత్యమేవ జయతే/మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో తన బిల్లులు రాలేదని గ్రామ పంచాయితీ ట్రాక్టర్‌ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్

తాను సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు ట్రాక్టర్‌ను ఫైనాన్స్‌కి తెచ్చానని, పంచాయితీ కార్యదర్శి కిస్తీలు కట్టక పోవడంతో తన సిబిల్ స్కోర్ పోతుందని ఆవేదన

## గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్‌పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్యదర్శి

## పెద్ద సారు సమయానికి రారు.. మా సమస్యలు పట్టించుకోరు అంటూ క్లాస్ రూమ్ బయట కూర్చుని నిరసన తెలుపుతున్న విద్యార్థినులు



సత్యమేవ జయతే/ అదిలాబాద్ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని ధన్నూర్ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో క్లాస్ రూమ్ బయటే కూర్చుని నిరసన తెలుపుతున్న విద్యార్థినులు
పాఠశాలలో సమస్యలు వీడీసీ వాళ్లకు చెప్తామంటే టీసీ ఇచ్చేస్తాం హాల్ టికెట్ ఇవ్వమంటూ ఉపాధ్యాయులు బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్న విద్యార్థినులుసాయంత్రం స్టడీ అవర్ లో కొంతమంది తాగి వచ్చి హరస్మెంట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న పదవ తరగతి విద్యార్థినులుహెడ్ మాస్టర్ సమయానికి రావడం లేదని మా సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో అర్థం అవ్వడం లేదంటూ క్లాస్ రూమ్ బయటే కూర్చున్న విద్యార్థినులుకచ్చితంగా హెడ్ మాస్టర్ ప్రతీ రోజు సమయానికి వచ్చి మాకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేస్తున్న విద్యార్థినులు...

## మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .



సత్యమేవ జయతే -సంగారెడ్డి-అమ్మాయిల చదివు ఇంటికి వెలుగు.
-మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం చదువు.
-సమాజంలో మహిళలకు సమాన అవకాశాల కల్పనకు కృషి.
-విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి. మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు.
-చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం:
అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ , గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా పెంచాలన్నారు బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు.

-ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి.
ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మహిళలకు పోషకాహారం అందిస్తుంది అన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు బాలికలకు సరైన పోషకాహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు పోషకాహార లోపం కారణంగా మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం వారికి సరైన పోషకాహారం అందించేలా అంగన్వాడి కేంద్రాల ద్వారా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎం ఎన్ ఆర్ వర్సిటీలో ఘనంగా మహిళా దినోత్సవం

### లింగ వివక్షకు విరుగుడు మంత్రం

### క్రీడలు, కళల్లో భాగస్వామ్యమే: వక్తలు



సత్యమేవ జయతే -సంగారెడ్డి
రెండు తరాలకూ, రెండు విభిన్న రంగాలకు చెందిన ప్రముఖ మహిళా మూర్తుల స్ఫూర్తిదాయక ఉపన్యాసాలతో సంగారెడ్డి లోని ఫసల్ వాడీ లోని ఎం ఎన్ ఆర్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించుకున్నారు.

హైదరాబాద్ ను అంతర్జాతీయ క్రికెట్ చిత్రపటంలో నిలిపిన స్టైలిష్ బ్యాట్స్ మాన్ ఎం ఎల్ జయ సింహ సతీమణి, నాలుగు పుస్తకాలు రచించడంతో పాటు సంఘసేవలో ముందున్న జయంతి జయసింహ, ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందిన బాహుబలి సహా పలు చిత్రాల్లో నటించిన ఆశ్రిత వేముగంటి నందూరి ఈ ఉత్సవాల్లో పాల్గొని సంగిస్తూ- లింగ వివక్ష, అసమానతల ప్రపంచాన్ని తట్టుకుని నిలబడాలంటే విద్యార్థినులు విద్యాభ్యాసం చేస్తున్న సమయంలోనే చదువుతో పాటు క్రీడలు, సంగీతం, సాహిత్యం, కళలు వంటి రంగాలపైనా దృష్టిపెట్టి ఆత్మవిశ్వాసం గణనీయంగా పెంచుకోవాలని పిలుపునిచ్చారు. జీవితం విసిరే సవాళ్ళను ధైర్యంగా ఎదుర్కొనడానికి ఇది ఎంతో అవసరమని నొక్కి వక్కాణించారు.

"మహిళలు ఎందులోనూ వెనుకబడి లేరు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కోవాలంటే క్రీడలు తదితర విద్యేతర అంశలపైనా దృష్టి పెట్టండి. మహిళలు నాయకులుగా ఎదగడానికి కావలసిన లక్షణాలను విద్యాభ్యాసం సమయంలోనే ఆకళింపు చేసుకోవాలి," అని జయంతి చెప్పారు. ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలని, అభిప్రాయాలను వ్యక్తపరచకుండా భావాలను మనసులోనే అణుచుకుంటూ జీవిస్తే ఆనందం కన్నా విషాదమే ఎక్కువ ఎదురవవుతుందని ఆమె అభిప్రాయ పడ్డారు. 85 ఏళ్ల వయస్సులోనూ తాను జీవితాన్ని ఆస్వాదించడానికి కారణం... ఇతరులతో సంబంధం లేని తనదైన చోటును (స్పేస్) తనకు తాను సృష్టించుకోవడమేనని ఆమె చెప్పారు.
పరుల మేలుకోసం ఆలోచించాలని, రోష్ని అనే సంస్థలో స్వచ్ఛంద సేవకురాలిగా పాతికేళ్ళకు పైగా పనిచేస్తూ ఎన్నో ఆత్మ హత్యలను నివారించిన తృప్తి తనకు మిగిలిందని తెలిపారు.

విద్యార్థినులు మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సినీ నటి, భరత నాట్య గురువు ఆశ్రిత సూచించారు. పాఠశాలల్లో, కాలేజీలో, యూనివర్సిటీ లో దొరికే బంగారం లాంటి సమయంలోనే నిజ జీవితపు ఒత్తిళ్లు, సమస్యలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యాన్ని, శక్తి సామర్థ్యాలను అలవరచుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో కనిపించేవే సత్యాలని అనుకోవద్దని, నిజ జీవిత వాస్తవాలకు అవి అద్దం పట్టవన్న సత్యాన్ని గుర్తుంచుకోవాలని గట్టిగా సూచించారు.
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తున్న ఎం ఎన్ ఆర్ విద్యా సంస్థ ఛైర్మన్ శ్రీ రాజు, వైస్ ఛైర్మన్ రవి వర్మ, యూనివర్సిటీ ఛాన్సలర్ డా కృష్ణ చలం ల కృషిని వారు అభినందించారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫాకల్టీ డా. ఉష మందడాపు, డా. తహెరా బేగం, డా. రవి గుణుపూరు, డీన్ డా కిరణ్ తో పాటు వివిధ విభాగాలకు చెందిన వందలాది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎం ఎన్ ఆర్ వర్సిటీలో ఘనంగా మహిళా దినోత్సవం

### లింగ వివక్షకు విరుగుడు మంత్రం

### క్రీడలు, కళల్లో భాగస్వామ్యమే: వక్తలు




సత్యమేవ జయతే -సంగారెడ్డిరెండు తరాలకూ, రెండు విభిన్న రంగాలకు చెందిన ప్రముఖ మహిళా మూర్తుల స్ఫూర్తిదాయక ఉపన్యాసాలతో సంగారెడ్డి లోని ఫసల్ వాడీ లోని ఎం ఎన్ ఆర్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించుకున్నారు.

హైదరాబాద్ ను అంతర్జాతీయ క్రికెట్ చిత్రపటంలో నిలిపిన స్టైలిష్ బ్యాట్స్ మాన్ ఎం ఎల్ జయ సింహ సతీమణి, నాలుగు పుస్తకాలు రచించడంతో పాటు సంఘసేవలో ముందున్న జయంతి జయసింహ, ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందిన బాహుబలి సహా పలు చిత్రాల్లో నటించిన ఆశ్రిత వేముగంటి నందూరి ఈ ఉత్సవాల్లో పాల్గొని సంగిస్తూ- లింగ వివక్ష, అసమానతల ప్రపంచాన్ని తట్టుకుని నిలబడాలంటే విద్యార్థినులు విద్యాభ్యాసం చేస్తున్న సమయంలోనే చదువుతో పాటు క్రీడలు, సంగీతం, సాహిత్యం, కళలు వంటి రంగాలపైనా దృష్టిపెట్టి ఆత్మవిశ్వాసం గణనీయంగా పెంచుకోవాలని పిలుపునిచ్చారు. జీవితం విసిరే సవాళ్ళను ధైర్యంగా ఎదుర్కొనడానికి ఇది ఎంతో అవసరమని నొక్కి వక్కాణించారు.

"మహిళలు ఎందులోనూ వెనుకబడి లేరు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కోవాలంటే క్రీడలు తదితర విద్యేతర అంశలపైనా దృష్టి పెట్టండి. మహిళలు నాయకులుగా ఎదగడానికి కావలసిన లక్షణాలను విద్యాభ్యాసం సమయంలోనే ఆకళింపు చేసుకోవాలి," అని జయంతి చెప్పారు. ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలని, అభిప్రాయాలను వ్యక్తపరచకుండా భావాలను మనసులోనే అణుచుకుంటూ జీవిస్తే ఆనందం కన్నా విషాదమే ఎక్కువ ఎదురవవుతుందని ఆమె అభిప్రాయ పడ్డారు. 85 ఏళ్ల వయస్సులోనూ తాను జీవితాన్ని ఆస్వాదించడానికి కారణం... ఇతరులతో సంబంధం లేని తనదైన చోటును (స్పేస్) తనకు తాను సృష్టించుకోవడమేనని ఆమె చెప్పారు.
పరుల మేలుకోసం ఆలోచించాలని, రోష్ని అనే సంస్థలో స్వచ్ఛంద సేవకురాలిగా పాతికేళ్ళకు పైగా పనిచేస్తూ ఎన్నో ఆత్మ హత్యలను నివారించిన తృప్తి తనకు మిగిలిందని తెలిపారు.

విద్యార్థినులు మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సినీ నటి, భరత నాట్య గురువు ఆశ్రిత సూచించారు. పాఠశాలల్లో, కాలేజీలో, యూనివర్సిటీ లో దొరికే బంగారం లాంటి సమయంలోనే నిజ జీవితపు ఒత్తిళ్లు, సమస్యలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యాన్ని, శక్తి సామర్థ్యాలను అలవరచుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో కనిపించేవే సత్యాలని అనుకోవద్దని, నిజ జీవిత వాస్తవాలకు అవి అద్దం పట్టవన్న సత్యాన్ని గుర్తుంచుకోవాలని గట్టిగా సూచించారు.
విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెస్తున్న ఎం ఎన్ ఆర్ విద్యా సంస్థ ఛైర్మన్ శ్రీ రాజు, వైస్ ఛైర్మన్ రవి వర్మ, యూనివర్సిటీ ఛాన్సలర్ డా కృష్ణ చలం ల కృషిని వారు అభినందించారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫాకల్టీ డా. ఉష మందడాపు, డా. తహెరా బేగం, డా. రవి గుణుపూరు, డీన్ డా కిరణ్ తో పాటు వివిధ విభాగాలకు చెందిన వందలాది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణంలో నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




సత్యమేవ జయతే -మెదక్
శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ ఏరియాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధ్యాన్చంద్ చౌరస్తా వద్ద ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాల, స్టేడియం దగ్గర ఉన్న తెలంగాణ గురుకుల పాఠశాల అదనపు ఎస్పీ మహేందర్, డీఈవో రాధా కిషన్, ఎంఈఓ నీలకంఠం, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ...మే 4న జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 3 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. జిల్లా నుంచి (1000) మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష కు హాజరవుతున్నందున పరీక్ష నిర్వహణ కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మౌలిక వసతులను స్వయంగా సందర్శించి పరిశీలించామన్నారు. విద్యార్థులు పరీక్ష రాసేందుకు విశాలమైన గదులు గాలి, వెలుతురు తో పాటు కూర్చొని పరీక్ష వ్రాసేందుకు బెంచీలు, కుర్చీలు ఉన్నాయన్నారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించామన్నారు.

భద్రత దృష్ట్యా ప్రహరి గోడ. విద్యుత్ సరఫరా, తాగునీరు, మూత్రశాలల సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ నెస్ ఆసుపత్రి పై దాడి కేసులో 6 గురు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు.

### :సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్




సత్యమేవ జయతే సంగారెడ్డి వెల్ నెస్ వైద్యశాలపై దాడి చేసిన సంఘటనలో ఆరు 6 మందిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు. వెల్ నెస్ ఆసుపత్రిలో మృతి చెందిన మహిళ బంధువులు ఆసుపత్రి పై దాడి చేసిన సంఘటనలో 6గురు దాడికి పాల్పడ్డ మాణిక్యం, అరుణ్ కుమార్, ప్రశాంత్, విశ్వనాథ్, ఆనంద్ ,చరణ్ మందిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ పంపినట్లు సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు

### సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ బదిలీ




సత్యమేవ జయతే- సంగారెడ్డి సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ బదిలీ అయ్యారు ఆయన స్థానంలో జిల్లా ఎస్పీగా రానున్న పారితోష్ పంకజ్

## ఆమె శ్రమకు విలువేది,,,?

**చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు**

**అసెంబ్లీ, పార్లమెంటులో తక్షణమే అమలు చేయాలి**

**మహిళల హక్కులకై పోరాటానికి సిద్ధం కావాలి**

**మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**




**సత్యమేవ జయతే ,-సంగారెడ్డి**మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించాలని మహిళల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం అన్నారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్ నుండి ఐబి వరకు నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారులి

ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం మాట్లాడుతూలి
మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న నేటి దేశ పాలకులకు శ్రమన్నా, శ్రమ చేసే మహిళన్నా గౌరవం లేదు. మహిళా హక్కులు మానవ హక్కుల్లో భాగమనే విషయం మర్చిపోతున్నారు. కాదు మర్చిపోయినట్టు నటిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం మహిళల హక్కులను హరిస్తుంది. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై లైంగిక దాడులు, హింస బాగా పెరిగి పోయింది. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు తగ్గ గుర్తింపు, సమాన పనికి సమాన వేతనం, చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు, ఇవేవీ ప్రభుత్వాలకు పట్టడం లేదు. మహిళా కార్మికులు ఇటువంటి ఎన్నో సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉన్నామని ఆయన అన్నారు
ప్రభుత్వాలు మారిన మహిళల బతుకులు మారడం లేదని అన్నారు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి,సాయిలు జిల్లా సహాయ కార్యదర్శి ఎం,యాదగిరి సిఐటియు నాయకురాలు వరలక్ష్మి, వీరమని, రమాదేవి, మంజుల, లక్ష్మి సుజాత, మంగా,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఏఆర్ డీసీపీ భాస్కర్



సత్యమేవ జయతే/ రామగుండంమంచిర్యాల పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లు, ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించిన మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ . ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు మరియు ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మరియు ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మంచిర్యాల జోన్ పరధిలో ఉన్న కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఉన్నారు.

## లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను త్వరగా పూర్తి చేయండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**-ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జాను కోరిన ఎమ్మెల్యేలు**



సత్యమేవ జయతే- షాద్ నగర్పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,రామ్మోహన్ రెడ్డిలు ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జాని కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా షాద్ నగర్ నియోజకవర్గం లోని ఆరు మండలాలతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మేలు జరుగుతుందని ఈ లేఖలో పేర్కొన్నారు. త్వరలో బడ్జెట్ కేటాయింపులు చేసి లాక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని కోరారు.

## కొండాపూర్ మండల కేంద్రంలో Fino Banking సేవలు ప్రారంభం

**సత్యమేవ జయతే -కొండాపూర్** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల కేంద్రంలో దేశానికి స్వాతంత్రం వచ్చిన నుండి ఇప్పటివరకు మండల కేంద్రంలో బ్యాంకు లేవు అయితే Fino Paymentes బ్యాంకు సంస్థ ముందుకు వచ్చి సేవలు అందిస్తుంది. ఈ బ్యాంకు నుంచి ప్రజలకు అందే సేవలు,

1. జీరో బ్యాలెన్స్ అకౌంట్
2. ఆధార్ క్యాష్ విత్ డ్రా
3. మైక్రో ఏటీఎం నుండి ట్రాన్సాక్షన్స్
4. డొమెస్టిక్ మనీ ట్రాన్స్ఫర్

5 గోల్డ్ లోన్ రిఫరల్

6 జనరల్ ఇన్సూరెన్స్ వెహికల్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ క్యాష్ మేనేజ్మెంట్ సర్వీస్

ఈ బ్యాంకులో అందుబాటులో ఉన్న అకౌంట్లు

1.శుభ్ సేవింగ్ అకౌంట్
2. భవిష్య సేవింగ్స్ అకౌంట్
3. జన్ సేవింగ్ అకౌంట్
4. ఆరంభ సేవింగ్ అకౌంట్

5. %జశీఝఅం% సాలరీ అకౌంట్

5. సంపన్ను సేవింగ్ అకౌంట్




6. గుళ్ళక్ సేవింగ్స్ అకౌంట్

ఈ సేవలన్నీ మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా మండలంలో చదువుతున్న విద్యార్థులకు స్టూడెంట్ అకౌంట్లు కూడా ఇవ్వబడతాయని సంగారెడ్డి రీజినల్ మేనేజర్ రవీందర్ తెలిపారు



# శివ శక్తి రేఖ ఉండే శివాలయాలు ఏవి.. అవి ఎక్కడున్నాయంటే...





మన దేశంలోని అనేక శివాలయాలు జ్యోతిర్లింగాలతో సంబంధాలను కలిగి ఉన్నాయి. అందులోనూ రామేశ్వరం నుంచి కేదార్‌నాథ్ మధ్య ఏడు శివాలయాలున్నాయి. అవన్నీ ఒకే రేఖపై ఉండటం విశేషం. ఈ 7 శివాలయాలకు, జ్యోతిర్లింగాలకు ఉన్న సంబంధమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. భారతదేశంలో పూర్వకాలం నుంచి ఎన్నో పురాతన ఆలయాలు ఉన్నాయి. వాటి నిర్మాణాలు, అందులో కొన్ని రహస్యాలు ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయాయి. వాటిలో అన్నింటికంటే ముఖ్యమైనవి శివాలయాలు, జ్యోతిర్లింగాలు.

ఈ దేవాలయాల్లో అనేక రహస్యాలు దాగున్నాయి. ముఖ్యంగా ఉత్తరభారతంలోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి దక్షిణ భారతదేశంలోని రామేశ్వరం మధ్య లోతైన రహస్యాలున్నట్లు పెద్దలు చెబుతారు. కేదార్‌నాథ్, రామేశ్వరం రెండూ కూడా శివాలయాలే. ఈ రెండు ఆలయాల మధ్య దూరం దాదాపు 2,382 కిలోమీటర్లు. ఈ రెండు జ్యోతిర్లింగాల మధ్య ఏడు శివాలయాలున్నాయి. ఇవి కేదార్‌నాథ్, రామేశ్వరాన్ని కలుపుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఏడు ఆలయాలు ఒకే సరళ రేఖలో ఉండటం గమనార్హం. అంతేకాదు పంచభూతాలు(అగ్ని, నీరు, గాలి, భూమి, ఆకాశం) అని పిలిచే 5 దేవాలయాలు కూడా ఉండటం మరో విశేషం. ఈ సందర్భంగా 7 శివాలయాలు కేదార్‌నాథ్ మరియు రామేశ్వరాన్ని ఎలా కలిపాయో ఇప్పుడు తెలుసుకుందాం...

**దాదాపు 4 వేల ఏళ్ల క్రితం..**

ఈ ఏడు శివాలయాలు ఒకే సరళరేఖలో ఉండటం యాదృచ్ఛికం అయితే కాదు. ఎందుకంటే ఈ శివాలయాలు దాదాపు 4 వేల సంవత్సరాల క్రితం నిర్మించబడ్డాయి. ఈ సమయంలో ఒక ప్రదేశం అక్షాంశం, రేఖాంశాలను కొలిచేందుకు టెక్నాలజీ అందుబాటులో లేవు. అయినా కూడా ఈ ఆలయాలు స్పష్టమైన సరళ రేఖలో నిర్మించబడ్డాయి.

ఈ ఆలయాన్నీ ఒకే వరుసలో ఉన్నాయి. ఇవన్నీ వేర్వేరు సమయాల్లో స్థాపించబడినవి. అయితే ఈ ఆలయాలు ఏమైనా ప్రత్యేకమైన ఆలోచనతో నిర్మించబడ్డాయా లేదా అది కేవలం యాదృచ్ఛికంగా జరిగిందా అనేది చెప్పడం కొంత కష్టం.

అయితే ఈ ఆలయాల నిర్మాణం జరిగినప్పుడు అక్షాంశ, రేఖాంశాలను బట్టి ఏడు శివాలయాలను 'శివశక్తి రేఖ' అని పేర్లతో పిలిచారు. ఈ రేఖకు ఒక చివర ఉత్తరాన కేదార్‌నాథ్, దక్షిణాన రామేశ్వరం జ్యోతిర్లింగాలు ఉన్నాయి. ఈ శివ రేఖ ఉత్తరం నుంచి దక్షిణాన్ని కలుపుతుంది.

**కేదార్‌నాథ్ ఆలయం..**

ఉత్తరాఖాండ్‌లోని రుద్ర ప్రయాగ్ జిల్లాలో కేదార్‌నాథ్ ఆలయం ఉది. ఈ ఆలయాన్ని అర్ధ జ్యోతిర్లింగం అంటారు. ఈ ఆలయాన్ని జనమేజయుడు నిర్మించాడని, ఆది శంకరాచార్య పునర్నిర్మించాడని చెబుతారు. ఈ దేవాలయంలో భక్తులకు ఆరు నెలలు మాత్రమే దర్శించుకునందుకు అనుమతిస్తారు. మిగిలిన ఆరు నెలలు ఈ ఆలయ తలుపులు మూసుకునే ఉంటాయి. ఈ ఆలయం 79.0669 డిగ్రీల రేఖాంశంలో ఉంటుంది.

**కాళేశ్వరం..**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన కాళేశ్వరాలయంలో త్రిలింగదేశంగా ఈశ్వరుడు పూజలందుకుంటున్నాడు. అంటే మూడు లింగాల భూమి అని అర్థం. ఇక్కడి రెండు శివ లింగాలు శివుడు మరియు యమ చిహ్నంగా పరిగణించబడతాయి.

**శ్రీకాళహస్తీశ్వర ఆలయం..**

ఈ దేవాలయం ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో ఉంది. ఇది తిరుపతి పుణ్యక్షేత్రం నుంచి దాదాపు 40 కిలోమీటర్ల లోపు దూరంలో మాత్రమే ఉంది. ఈ దేవాలయం పంచ భూతాలలో వాయు మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం 79.6983 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

**ఏకాంబరేశ్వర ఆలయం..**

ఈ ఆలయంలో పరమేశ్వరుడు భూమి మూలక రూపంలో పూజలందుకుంటారు. ఈ శివాలయాన్ని పల్లవ రాజులు నిర్మించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ తర్వాత చోళులు, విజయనగర రాజులు దీన్ని మెరుగుపరిచారు. ఈ ఆలయం 79.42'00' రేఖాంశంలో ఉంది.

**అరుణాచలేశ్వరుని ఆలయం..అరుణాచలేశ్వరుని ఆలయం..**

ఈ శివాలయాన్ని తమిళ రాజ్యానికి చెందిన చోళవంశస్తులు నిర్మించారు. ఈ ఆలయం 79.0677 డిగ్రీల రేఖాంశంలో ఉంది. ఇక్కడి శివుడిని పూజించడం వారికి అనేక శుభ ఫలితాలు కలుగుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణలు చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతారు. ముఖ్యంగా పౌర్ణమి తిథి వేళ ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**నటరాజ ఆలయం..**

తమిళనాడులోని చిదంబరంలో ఉన్న ఈ శివాలయం ఖగోళ మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివుడిని నటరాజ రూపంలో కొలుస్తారు. ఈ ఆలయం 79.6935 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

**రామేశ్వరం..**

రామేశ్వరంలోని ఈ ఆలయంలో శివలింగాన్ని శ్రీరాముడు ప్రతిష్ఠించాడని, ఈ ఆలయాన్ని పాండవులు నిర్మించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఇది కూడా ఒకటి. ఈ ఆలయం 79.3174 డిగ్రీల %జు% రేఖాంశంలో ఉంది.

## ప్రతిరోజూ ఈ పనులు చేస్తే లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవచ్చు...!





మనలో ప్రతి ఒక్క వ్యక్తి మంచి ఆదాయం కావాలని కోరుకుంటాడు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం ఉన్న వారికి మాత్రమే వారి జీవితంలో భారీగా సంపద లభిస్తుంది. ఎందుకంటే సంపదకు దేవతగా లక్ష్మీదేవినే భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండే వారికి తమ జీవితంలో ఎప్పటికీ ధనానికి, ధాన్యానికి కొరత అనేదే ఉండదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. అయితే ఆ తల్లి ఎక్కువ సమయం ఒకే చోట ఉండదు. అందుకే ఆ లక్ష్మదేవి మీ ఇంట్లో ఎక్కువ సమయం ఉండేందుకు శాస్త్రాల ప్రకారం కొన్ని పనులు చేయాలి. అప్పుడే లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది. మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సు కూడా ఉంటాయి.

శాస్త్రాల ప్రకారం తులసి దేవిని లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. తులసి మొక్క ఉన్న ఇంట్లో విష్ణుమూర్తి అనుగ్రహం కచ్చితంగా ఉంటుంది. అందుకే మీ ఇంట్లో తులసి మొక్కను నాటాలి. ప్రతిరోజూ తులసి మొక్కకు పూజ చేసి నీరు సమర్పించాలి. తులసిని ఇంటికి ఈశాన్య దిశలో నాటాలి. ఆదివారం, బుధవారాల్లో తప్ప తులసి మొక్కను తాకడం వల్ల మీ శరీరం శుద్ధి అవుతుందని, రోగాలు దూరమవుతాయని చాలా మంది నమ్ముతారు. తులసి దర్శనం వల్ల పాపాలు తొలగిపోతాయి. ఈ కారణంగా మీ ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కను నాటాలి. శాస్త్రాల ప్రకారం, మీ ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగించడానికి ఆవు పేడతో చేసి బెరణిపై ధూపం కాల్చాలి. ఆ పొగ ఇంట్లోని ప్రతి మూలకు చేరేలా చూడండి. ఈ పనిని ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజున చేయాలి. దీని వల్ల మీ ఇంట్లో ప్రతికూల శక్తులు తొలగిపోయి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాదు మీ ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.దీపం వెలిగించాలి..లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం కావాలనుకునే వారు ప్రతి శనివారం సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం దగ్గర అరలి చెట్టు కింద ఆవాల నూనె దీపం వెలిగించాలి. అరటి చెట్టు కింద దీపం వెలిగించిన తర్వాత ఆ చెట్టుకు మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది.శాస్త్రాల ప్రకారం, ప్రతి నెలా మీ వేతనంలో కొంత భాగాన్ని దేవుని పేరు మీద ఆలయానికి విరాళంగా ఇవ్వాలి. దీని వల్ల దేవుడి దయ మీపై ఉండేలా చేస్తుంది. మీ దగ్గర ఉన్న ఆదాయాన్ని కొంత భాగం సామాజిక సేవకు, మరికొంత భాగం ఖర్చులకు, పెట్టుబడులకు ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల మీరు లక్ష్మీదేవి ఆశీస్సులను పొందుతారు.పైన చెప్పిన నాలుగు పరిహారాలను ప్రతిరోజూ భక్తి శ్రద్ధలతో చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు. మీరు కూడా లక్ష్మీదేవి ప్రత్యేక ఆశీస్సులు కావాలంటే ఇవి ప్రయత్నించండి.. మంచి ఫలితాలను పొందండి...

## బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...




హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌థామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్నుషులే నివాసం ఉండేవారు.

హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు.. రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

**మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...**

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

**నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...**

బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.

ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.

**బద్రినాథ్ యాత్ర వల్ల కలిగే ప్రయోజనాలు..**

బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర-నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది. ఇక్కడికొచ్చిన వారు తమ మనసులో ఏం కోరుకున్న అది కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. ఛార్‌థామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు.

## ఈ నెలలో జగన్నాథ రథయాత్రతో పాటు ఇంకా ఏయే పండగలొచ్చాయంటే...!




హిందూ మతంలో ప్రతి ఒక్క నెలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఈ నేపథ్యంలోనే జూన్ మాసంలో కూడా అనేక పండుగలు, గ్రహ సంచారాలు జరగనున్నాయి. ఈసారి జూన్ మాసంలోనే ఆషాఢ ప్రారంభం కానుంది. ఇప్పటికే గురు ప్రదోష వ్రతం, ఏరువాక పున్నమి పండుగలు ముగిసిపోయాయి. సంకష్టి చతుర్థి, మిధున సంక్రాంతి, జగన్నాథ రథయాత్ర, వినాయక చతుర్థి, స్కంద షష్ఠి వంటి ముఖ్యమైన పండుగలు, ఉపవాస వ్రతాలు రానున్నాయి. ఈ సందర్భంగా ఈ నెలలో ఉపవాసాలు, పండుగ తేదీల గురించి తెలుసుకుందాం...

జూన్ 2023, గురువారం - నిర్జల ఏకాదశి ఉపవాసం, ప్రదోష వ్రతం
అమెజాన్‌లో క్లాతింగ్, స్మార్ట్ వాచీలు, జ్యువలరీ లగేజీలపై 60% వరకు తగ్గింపు
03 జూన్ 2023, శనివారం - వట్ పూర్ణిమ ఉపవాసం, ఏరువాక పున్నమి
04 జూన్ 2023, ఆదివారం - కబీర్ జయంతి
07 జూన్ 2023, బుధవారం - సంకష్ట చతుర్థి
10 జూన్ 2023, శనివారం - కాలాష్టమి
13 జూన్ 2023, బుధవారం - యోగిని ఏకాదశి
14 జూన్ 2023, గురువారం - మిధున సంక్రాంతి, ప్రదోష వ్రతం
16 జూన్ 2023, శుక్రవారం - మాస శివరాత్రి
17 జూన్ 2023, శనివారం - రోహిణి వ్రతం, అమావాస్య తిథి ప్రారంభం
18 జూన్ 2023, ఆదివారం - జ్యేష్ఠ అమావాస్య
19 జూన్ 2023, సోమవారం - ఆషాఢ నవరాత్రులు (గుప్త నవరాత్రులు)
20 జూన్ 2023, మంగళవారం - జగన్నాథ రథయాత్ర
22 జూన్ 2023, గురువారం - వినాయక చతుర్థి
25 జూన్ 2023, ఆదివారం - భాను సప్తమి
28 జూన్ 2023, బుధవారం - ఈద్-ఉల్-అజా(బక్రీద్)
29 జూన్ 2023, గురువారం - గౌరీ వ్రతం ప్రారంభం, దేవశయని ఏకాదశి
30 జూన్ 2023, శుక్రవారం - దేవశయని ఏకాదశి, వాసుదేవ ద్వాదశి
7 జూన్ 2023, బుధవారం - వృషభరాశిలో బుధుడి రవాణా జరగనుంది.
15 జూన్ 2023, గురువారం - మిధున రాశిలో సూర్యుడి సంచారం జరుగుతుంది.
17 జూన్ 2023, శనివారం - కుంభరాశిలో శని తిరోగమనం చెందుతుంది.
19 జూన్ 2023, సోమవారం - వృషభరాశిలో బుధుడి తిరోగమనం కానుంది.
24 జూన్ 2023, శనివారం - మిధునరాశిలో బుధుడి సంచారం కానుంది.

# తాజా ఫ్రూట్స్‌తోనే వేసవిలో ఆరోగ్యం..



## మండే ఎండకు పండే రక్ష
## పండ్లు,పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు

మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు. మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ..**
వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట..**
సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

**దానిమ్మతో రక్తహీనత దూరం..**
దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

**అరటితో జీర్ణం..**
అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

**పైనాపిల్‌లో ఎన్నో విలువలు..**
పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

**జామతో జీవకణాల వృద్ధి..**
జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పొడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

**శరీర వేడి తగ్గించే కర్బూజ..**
దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

**యాపిల్‌కు సాటిలేదు..**
రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది.
అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

**నిమ్మకు తిరుగులేదు..**
రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.
ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి.
ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

**రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..**
ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళ్లు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

**బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..**
బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.
కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, పొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

**మామిడితో మజా..**
మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి.
పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథినిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# సమ్మర్‌లో కళ్ల గురించి ఏ మాత్రం నిర్లక్ష్యం వద్దు

**వేసవిలో చాలా మంది కేవలం చర్మం, జుట్టు పైనే ఎక్కువగా శ్రద్ధ పెడుతుంటారు. కానీ ముఖ్యమైన కళ్ల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. ఉష్ణోగ్రత కారణంగా కళ్లపై ఎలాంటి ప్రభావం పడుతుంది? నేత్రాలను సంరక్షించుకోవడానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.**



కళ్లపై దుష్ప్రభావం : వడగాలులు కళ్లపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. తీవ్రంగా నీరు కారడం, దురద పెట్టడం, ఎర్ర బారడం వంటి అలర్జీలు ఎక్కువవుతాయి. ఒక్కోసారి రెటీనా, కంటి శుక్లం దెబ్బతినే పరిస్థితులు ఏర్పడతాయి. కళ్లపై ఒత్తిడి వంటి సీరియస్ సమస్యల వల్ల ఏకంగా కంటిచూపుపై ప్రభావం పడుతుంది. చివరికి చూపు కోల్పోయే ప్రమాదం తలెత్తుతుంది. భారత రెజ్లర్లకు వరల్డ్ రెజ్లింగ్ మద్దతు: రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాపై వేటుకు హెచ్చరిక గ్లాసెస్ పెట్టుకోవడం : సన్ గ్లాసెస్ హానికరమైన యూవీ కిరణాల నుంచి కళ్లను రక్షిస్తాయి. మంచి క్వాలిటీ ఉన్నవాటికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. స్విమ్మింగ్ చేసే సమయంలో కూడా స్విమ్మింగ్ గాగుల్స్ పెట్టుకోవాలి. దీనివల్ల ఫూల్ లో ఉండే క్రిములు, క్లోరిన్ నుంచి కంటిని రక్షిస్తాయి. స్విమ్మింగ్ ఫూల్ లో దిగేటప్పుడు కాంటాక్ట్ లెన్స్ ఉంటే వాటిని తీసేయాలి. లేదంటే నేరుగా కార్నియాపై ప్రభావం పడి చూపు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. కళ్లు ఎర్రబారిన, డిశ్చార్జి సమస్య ఉన్న వారు స్విమ్మింగ్ ఫూల్‌లోకి దిగకుండా ఉంటేనే మంచిది.
మీద ఆట మొదలు... డీ హైడ్రేషన్‌కు చెక్ : డీ హైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలి. ఎక్కువ సంఖ్యలో పానీయాలు తీసుకుంటుండాలి. తాజా పళ్లను, కూరగాయలను తినాలి. విటమిన్ కలిగిన ఫ్రూట్స్ తీసుకోవడంతోపాటు ప్రతిరోజు 7 నుంచి 8 గ్లాసుల నీరు తాగాలి. దీనివల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. పొడి బారడం, ఎర్రబారడం, దురద వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. మధ్యాహ్న ప్రయాణాలు వద్దు : శరీరానికి, కళ్లకు క్రమంగా విశ్రాంతిని ఇస్తుండాలి. 8 గంటల గాఢ నిద్ర ఉండాలి. ఏసీల్లో పనిచేసే వారు, డిజిటల్ స్క్రీన్లను ఎక్కువ సేపు చూసేవారికి కళ్లు ఎప్పటికప్పుడు పొడిబారుతుంటాయి. తద్వారా దురద పెడతాయి. ఒక గంటలో కనీసం 5-10 నిమిషాల పాటు పనికి బ్రేక్ ఇచ్చి కళ్లకు విశ్రాంతి ఇవ్వాలి. అలాగే వేసవిలో మధ్యాహ్నం సమయంలో ప్రయాణాలు మానుకోవాలి. 12 గంటల నుంచి 2 గంటల మధ్యలో సూర్యకిరణాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. వేడి ఎక్కువగా ఉండి చర్మం, కళ్లు దెబ్బతింటాయి. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగుకానీ, టోపీకానీ తీసుకువెళ్లాలి. వేసవిలో చర్మాన్ని రక్షించుకునేందుకు ముఖంపై సన్ స్క్రీన్ లోషన్స్ రాస్తుంటారు. కళ్లకు దగ్గరగా రాసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. కళ్లకు అంటితే ఎర్రగా మారి దురద వస్తుంది. కొన్నిరోజులపాటు ఈ సమస్య ఉంటుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!

**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**



హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...
ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

